ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :268 22 శనివారం ఆగస్టు 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

# సీఎం అమెరికా పర్యటన రద్దు..!

హైదరాబాద్,ఆగస్ట్20( ప్రజా వీక్షణం ):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దయ్యింది. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. యూకే నుంచి అమెరికా వెళ్లాల్సిన ఆయన.. అక్కడకు వెళ్లకుండానే పర్యటనను రద్దు చేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంబిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూనివర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు.ప్రస్తుతం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళ్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అనుమతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.

లండన్‌లో పర్యట ముగించుకుని రానున్న రేవంత్





## పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలి

- నిరసనకు దిగిన రాహుల గాంధీ

న్యూఢిల్లీ,ఆగస్ట్20( ప్రజా వీక్షణం )

: పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిరసనకు దిగారు. ఢిల్లీలోని పార్లమెంటు స్ట్రీట్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు తెరతీశారు. సంసద్ యాత్ర సందర్భంగా పెల్లెట్ గన్ ప్రయోగంతో తనకు గాయాలయ్యాయని సాహిల్ లోచాబ్ అనే యువకుడు ఆరోపించాడు. ఈ విషయమై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాను ఎన్ని సార్లు కోరినా పోలీసులు లక్ష్యపెట్టడం లేదని ఆరోపించాడు. ...మిగతా 2 లో...



## తానెక్కడా కాంగ్రెస్ నేతలను విమర్శించలేదు

- మరోమారు రాజగోపాల్ రెడ్డి వివరణ

యాదాద్రిభువనగిరి,ఆగస్ట్21( ప్రజా వీక్షణం ):

కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తానుచేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు.

...మిగతా 2 లో...

## దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ...

- జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై నడ్డా సమీక్ష
- నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలను సమీక్షించిన నడ్డా
- వ్యాధి లక్షణాలున్నవారిని ముందస్తుగా గుర్తించడం కీలకమన్న కేంద్ర మంత్రి

దేశంలో స్వైన్ ఫ్లూ (H1N1) కేసులు నమోదవుతున్న నేపథ్యంలో, జాతీయ స్థాయి సన్నద్ధత, నివారణ చర్యలపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ...మిగతా 2 లో...






## పాలిటెక్నిక్ విద్యార్థులకు అండగా ఉంటాం

సూర్యాపేట,ఆగస్ట్20( ప్రజా వీక్షణం ):

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవిం చుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయంపై పోరాడాలని విద్యార్థులు సూచించారు.

...మిగతా 2 లో...

## రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

- అందుకే సిఎం రేవంత్ పర్యటనకు అనుమతి నిరాకరణ
- విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వివరణ

న్యూఢిలీ,ఆగస్ట్21( ప్రజా వీక్షణం ):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు. దీనిపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. శుక్రవారం న్యూఢిల్లీలో ఆ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే సీఎంలు, ఇతర ప్రముఖుల పర్యటనలను.. రాజకీయ క్లియరెన్స్ కోసం అంచనా వేస్తామని ఆయన వివరించారు. ప్రతిపాదిత కార్యక్రమం పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా ఉండాలని ఈ సందర్భంగా జైస్వాల్ స్పష్టం చేశారు. అమెరికా పర్యటన అంశంలో అలా లేదన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు క్లియరెన్స్ నిరాకరించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. 10 రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం రేవంత్ రెడ్డి లండన్‌కు బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కోసం న్యూఢిల్లీ వెళ్లిన ఆయన బుధవారం అర్ధరాత్రి తర్వాత అక్కడి నుంచి బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ...మిగతా 2 లో...

## కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి...

- కొండా సురేఖపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆగ్రహం
- 15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీల భేటీ
- సుస్మిత వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ
- వ్యాఖ్యలను సురేఖ ఖండించకపోవడంపై అభ్యంతరం

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం రోజురోజుకూ ముదురుతోంది. ఈ అంశంపై ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలకు చెందిన 15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు సీఎల్పీ వేదికగా సమావేశమై చర్చించారు. అనంతరం కొండా సురేఖను రాష్ట్ర మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేసినట్లు సమాచారం.సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను టార్గెట్ చేస్తూ కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఆమె వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం ఇప్పటికే ఆగ్రహంతో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేలు కూడా సురేఖకు వ్యతిరేకంగా గళం విప్పారు.సమావేశం అనంతరం ఎమ్మెల్యేలు మీడియా సమావేశంలో మాట్లాడారు. ...మిగతా 2 లో...

కాంగ్రెస్ ఎమ్మెల్యేల డిమాండ్..!



## ఎమ్మెల్యేలకు ఫ్రీగా కార్లు ఇస్తామన్న సీఎం విజయ్.. వద్దన్న ఉదయనిధి స్టాలిన్

- తమిళనాడులో ఎమ్మెల్యేలందరికీ ఉచిత కార్లు ఇస్తామన్న సీఎం విజయ్
- డ్రైవర్, ఇంధనం కోసం నెలకు రూ. 75,000 అలవెన్స్ ప్రకటన



- ప్రభుత్వ ఆఫర్‌ను తిరస్కరించిన ప్రతిపక్ష డీఎంకే
- రాష్ట్ర అప్పులను గుర్తుచేస్తూ.. కార్లు వద్దని తెలిపిన ఉదయనిధి స్టాలిన్
- సొంతంగా కారు లేని వారికే ఈ పథకమన్న ప్రభుత్వం

తమిళనాడులో అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే మధ్య వాహనాల కేటాయింపు వ్యవహారం రాజకీయ దుమారానికి దారితీసింది. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరికీ ప్రభుత్వ ఖర్చుతో కార్లు అందజేస్తామని ముఖ్యమంత్రి విజయ్ చేసిన ప్రకటనను డీఎంకే తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ ప్రతిపాదనను తమ పార్టీ తిరస్కరిస్తున్నట్లు ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 234 మంది ఎమ్మెల్యేలకు నియోజకవర్గ పనుల నిమిత్తం ప్రభుత్వ వాహనాలు సమకూర్చుతామని ప్రకటించారు. ...మిగతా 2 లో...

GENERAL NEWS 2 www.prajaveekshanam.in
ప్రజావీక్షణం దినపత్రిక
22 శనివారం ఆగస్టు 2026

# కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి...

మొదటిపేజీ తరువాయి

సీఎంను వ్యతిరేకించే వారికి పార్టీలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు. మీ భాష ఎప్పుడూ పార్టీకి నష్టం కలిగించేలా ఉందని కొండా ఫ్యామిలీని ఉద్దేశించి అన్నారు. సుస్మిత వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని సురేఖ చెప్పడంపైనా ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇచ్చిన వివరణ తమకు ఆమోదయోగ్యంగా లేదని తేల్చారు. సీఎం రేవంత్ ఎంతో కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. అలాంటి వ్యక్తిని విమర్శించినప్పుడు ఖండించడం కనీస బాధ్యత అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చాలనే ప్రతిపక్షాల కుట్రలకు బలం చేకూర్చుతున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని కోరారు.

# రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇవ్వం

మొదటిపేజీ తరువాయి

ముందుగా అనుకున్న ప్రకారం.. ఆగస్టు 30వ తేదీ వరకు బ్రిటన్, అమెరికాల్లో సీఎం బృందం పర్యటించ నుంది. ఈ రెండు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి తెలంగాణలో ఉన్నత విద్య, క్రీడల అభివృద్ధిపై ఈ బృందం చర్చించనుంది. అలాగే లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌ను సీఎం బృందం సందర్శించనుంది. అక్కడి ఎమిరేట్స్ స్టేడియంలో ఫుట్‌బాల్ ప్రజెంటేషన్‌లో పాల్గొనుంది. అనంతరం యూఎస్‌కు సీఎం బృందం బయలుదేరి వెళ్లాల్సి ఉంది. కానీ సీఎం రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వ లేదు. దాంతో ఆయన లండన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. అయితే యూఎస్ పర్యటనకు వెళ్లాలని అధికారుల బృందాన్ని సీఎం రేవంత్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

# సిఎం అమెరికా పర్యటన రద్దు..!

మొదటిపేజీ తరువాయి

ఈనెల 19 నుంచి 30 వరకు పదిరోజుల పాటు విదేశాల్లో సీఎం పర్యటించాల్సి ఉంది. విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్‌తో పాటు అమెరికాలో ఉన్న ప్రముఖ యూనివర్సిటీలను సందర్శించి విద్యా విధానం, స్కిల్ డెవలప్‌మెంట్ విషయంలో ఆయా దేశాలు ఎలాంటి విధానాలను అవలంబిస్తున్నాయనే దానిపై ముఖ్యమంత్రి అధ్యయనం చేయాల్సి ఉంది. పలు అంతర్జాతీయ యూనివర్సిటీలను సందర్శించే విధంగా షెడ్యూల్‌ను ఖరారు చేశారు.ప్రస్తుతం లండన్‌లో ఉన్న సీఎం.. అక్కడ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శించాల్సి ఉంది. 23 వరకు లండన్‌లో పర్యటించనున్న సీఎం.. అక్కడి నుంచి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. ఈనెల 29 వరకు అమెరికాలో పర్యటించి.. తిరిగి 30న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సి ఉంది. అయితే, విదేశీ పర్యటనలకు వెళ్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతుల కోసం సీఎంవో అధికారులు దరఖాస్తు చేశారు. యూకే పర్యటనకు అనుమతి లభించినప్పటికీ, అమెరికా పర్యటనకు అనుమతి లభించకపోవడంతోనే సీఎం రేవంత్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం.

# రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించాలి

## -అవసరం మేరకే రసాయనాలను వినియోగించాలి

## -మండల వ్యవసాయ అధికారి నవ్య

మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం , ఆగస్టు21:

జీవ ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యం మెరుగు పడటంతో పాటు పంటల పెరుగుదల నాణ్యతకు ప్రయోజనం కలుగుతుందని, రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటిస్తూ అవసరం మేరకే రసాయనాలను వినియోగించాలని మంథని మండల వ్యవసాయ అధికారిని దాసరి నవ్య అన్నారు. శుక్రవారం మంథని మండలం సూరయ్యపల్లి రైతు వేదికలో రైతులకు జీవ ఎరువులు,జీవ నియంత్రణ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితమైన పద్ధతులను పాటించాల్సిన అవసరాన్ని రైతులకు వివరించారు.ఈ సందర్భంగా ట్రైకోడెర్మా, వేపనూనె,అజోల్లా వంటి జీవ ఆధారిత ఉత్పత్తుల ఉపయోగాలు, ప్రయోజనాలను ఆమె వివరించారు.పిఎస్.బిద్వారా నేలలో అందుబాటులో లేని భాస్వరం మొక్కలకు అందుబాటులోకి వస్తుందని ట్రైకోడెర్మా ద్వారా నేలలోని కొన్ని శిలీంధ్ర సంబంధిత తెగుళ్లను నియంత్రించడంలో సహాయపడుతుందని తెలిపారు.వేపనూనెను సహజ పురుగుల నియంత్రణలో ఉపయోగించవచ్చని, అజోల్లా ద్వారా నేల సారాన్నిపెంపొందించడంతో పాటు పంటలకు పోషకాలుఅందించడంలో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె వివరించారు.అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించుకోవాలని,నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ తక్కువ ఖర్చుతో స్థిరమైన వ్యవసాయం చేపట్టాలని రైతులను ప్రోత్సహించారు.జీవ ఎరువులను సరైన పద్ధతిలో,సరైన మోతాదులో వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్కేపూర్ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు,ఇతర వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## కొండా సురేఖపై కాంగ్రెస్ పార్టీలో

# తీవ్ర వ్యతిరేకత...

హైదరాబాద్,ఆగస్ట్21( ప్రజా వీక్షణం ):

మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయా ంశంగా మారాయి. క్రమశిక్షణా రాహి త్యంగా భావించి నోటీ సులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు సురేఖ పార్టీ నుంచి వెళ్లిపోవడం మంచిదని పలువురు ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోక ముందే తప్పుకో వాలన్నారు, ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీ యాంశంగా మారాయి. బుధవారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమా వేశంలో పాల్గొన్న సీఎం గురువారం లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. దిల్లీలో ఉన్నప్పుడే కొందరు ముఖ్యనా యకులతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉప ముఖ్య మంత్రితోనూ, మరికొందరు మంత్రుల తోనూ మాట్లాడినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. చర్యలు తప్పవని హెచ్చరిం చినట్లు తెలిసింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ బుధవారం మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరో పణలకు తానెలా బాధ్యురాలినని గురు వారం సమాచారం ఇచ్చారు. మూడ్రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. సమ్మక్క-సారలమ్మను దర్శించుకోవడంతో పాటు ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. ఇదే సమయంలో మంత్రి మాజీ ఓఎస్డీ సుమంత్‌పై గురువారం కేసు నమోదైంది. ఓ వ్యాపారిని బెదిరించి దాడిచేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో ఈ కేసును పోలీసులు నమోదు చేశారు. గతంలో ఓ వివాదంలో ఇతనిని అరెస్టు చేయడానికి ప్రయత్నించినపుడు కూడా కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఆ సమయంలో పార్టీలోని కొందరి జోక్యంతో పరిస్థితి సద్దుమణిగినా, తాజా పరిణామాల్లో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు ఇలాంటి వ్యవహారాల్లో ఆచితూచి అడుగేయాలనే అభిప్రాయం కూడా పార్టీలో కొందరు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తమ్మీద ఈ వ్యవహారం రానున్న రోజుల్లో మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో తాను పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయం అని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆమె మాటలపై వివరణ ఇవ్వాలని మంత్రి కొండా సురేఖకు ఇప్పటికే పార్టీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు ఇచ్చింది. మంత్రి వివరణను పరిశీలించాక ఏం చేయాలో ఆలోచిస్తాం' అని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. పార్టీకి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవు. ఎవరికి వారు పలానా స్థానం నుంచి పోటీ చేస్తామని ప్రకటించడం సరికాదు. టికెట్లు ఇవ్వడంలో సీడబ్ల్యూసీ, అధిష్ఠానానిదే తుది నిర్ణయం. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల ప్రభుత్వంపై ఎందుకు వ్యాఖ్యలు చేశారు? ఆయన ఆవేదన ఏమిటి? అనేది అర్థం చేసుకున్నాం. ఆ నియోజకవర్గంలోని కొత్త, పాత నేతలను సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. నిషేధిత భూములకు సంబంధించిన 22ఏ పై భారాస అనవసర రాద్ధాంతం చేస్తోంది. కిందిస్థాయిలో జరిగిన తప్పులను సరిదిద్దాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారని వివరించారు.

# శ్రీమహాలక్ష్మి ఆలయంలో ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

## - శ్రావణ శుక్రవారం భక్తులతో పోటెత్తిన ఆలయం

మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం , ఆగస్టు 21:

శ్రావణ మాసంలో పౌర్ణమి కి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి శుక్రవారంగా పాటిస్తారు. వరలక్ష్మి శుక్రవారాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయం భక్తులతో కళకళలాడింది. ఉదయం 4 గంటల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఉదయం నాలుగు గంటలకు అమ్మవారికి అభిషేకం, 6 గంటలకు అర్చన అనంతరం అమ్మవారిని పూలతో అందంగా అలంకరించారు. భక్తుల సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణంలో శ్రీ వరలక్ష్మీ వ్రతం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని వ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.





# పెల్లెట్ గన్ బాధితుడికి న్యాయం చేయాలి

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో రాహుల్ గాంధీ నేడు సాహిల్ లోచాబ్‌ను వెంట తీసుకుని పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. తొలుత రాహుల్ గాంధీ కాన్నాట్ ప్లేస్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే, న్యూఢిల్లీ డీసీపీ సచిన్ శర్మ పార్లమెంటు స్ట్రీట్ పీఎస్‌లో ఉన్నారని తెలియడంతో అక్కడకు వెళ్లారు. పె÷-లలెట్ గన్‌తో దాడి ఘటనపై దర్యాప్తు ఎంత వరకూ వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ రాహుల్ గాంధీ అకస్మాత్తుగా రావడంతో పోలీసులు ఒకింత ఆశ్చర్యపోయారు. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు మాత్రం వారు తిరస్కరించారు. దీంతో, పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు. సంసద్ ఛలో యాత్ర సందర్భంగా పార్లమెంటుకు సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది విద్యార్థులపై పె÷-లలెట్ గన్‌తో కాల్పులు జరిపారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే, ఢిల్లీ పోలీసులు మాత్రం ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. సీఆర్‌పీఎఫ్ కూడా ఇప్పటివరకూ స్పందించలేదు.

# దేశంలో పెరుగుతున్న స్వైన్ ఫ్లూ...

మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా నిరంతర నిఘా, వ్యాధి వ్యాప్తి నిరోధక చర్యలు పటిష్ఠంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఢిల్లీతో పాటు ఇతర ప్రధాన ప్రాంతాల్లోని ఆసుపత్రులలో బెడ్ల లభ్యత, ఐసోలేషన్ వార్డుల ఏర్పాటుతో పాటు అవసరమైన మందులు, టీకాల లభ్యతపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, హెల్త్ సెక్రటరీలతో కూడిన బృందానికి నిరంతరం కేసులను పర్యవేక్షించాలని సూచించారు.ముఖ్యంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ముందస్తుగా గుర్తించడం, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం.. ప్రజల్లో పరిశుభ్రత, అవగాహన పెంపొందించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాలు, మారుమూల జిల్లాల్లో కూడా అవసరమైన ఫ్లూ నిరోధక మందుల కొరత లేకుండా చూడాలని అన్ని రాష్ట్రాల ఆరోగ్య శాఖలను కోరారు.

# పాలిటెక్నిక్ విద్యార్థులకు అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం జరిగే విధంగా తీసుకున్న శక్తి స్కీం నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు తమ పక్షాన పోరాడి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని మాజీ మంత్రిని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జగదీష్‌రెడ్డి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# తానెక్కడా కాంగ్రెస్ నేతలను విమర్శించలేదు

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర మీడియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడపవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పని చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలకు ఫ్రీగా కార్లు ఇస్తామన్న సీఎం విజయ్.. వద్దన్న ఉదయనిధి స్టాలిన్

మొదటిపేజీ తరువాయి

వీటితో పాటు డ్రైవర్, ఇంధనం, నిర్వహణ ఖర్చుల కోసం నెలకు రూ. 75,000 అలవెన్స్ కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆర్థిక నేపథ్యం లేని కొత్త ఎమ్మెల్యేలకు ఇది ఎంతో ఊరటనిస్తుందని, పారదర్శకమైన, అవినీతిరహిత పాలనకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం పేర్కొంది.అయితే, ప్రభుత్వ నిర్ణయంపై డీఎంకే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్రం అప్పుల్లో ఉందని పదేపదే చెబుతున్న టీవీకే ప్రభుత్వం, ఇప్పుడు ఎమ్మెల్యేలకు కార్లు పంపిణీ చేయడమేమిటని ఉదయనిధి స్టాలిన్ ప్రశ్నించారు. తమ పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు ఈ కార్లను తీసుకోబోరని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల ఎన్నికల అఫిడవిట్లను పరిశీలించి, సొంత వాహనాలు లేని వారికి మాత్రమే ఈ సౌకర్యం కల్పించాలని ఆయన సూచించారు.డీఎంకే విమర్శలపై మంత్రి ఆధవ్ అర్జున ఘాటుగా స్పందించారు. ఈ పథకం కింద సొంతంగా కారు లేని ఎమ్మెల్యేలకు మాత్రమే వాహనాలు కేటాయిస్తామని ఆయన స్పష్టతనిచ్చారు. ఇది విలాసం కాదని, ప్రజాసేవకు అవసరమైన కనీస సదుపాయమని వ్యాఖ్యానించారు. అనేక బంగ్లాలు ఉన్నప్పటికీ ఉదయనిధి స్టాలిన్ ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఎందుకు నివసిస్తున్నారని ఆయన నిలదీశారు. ముఖ్యంగా చిన్న పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఈ వాహనాలు ఎంతో అవసరమని ప్రభుత్వం తన నిర్ణయాన్ని సమర్థించుకుంది.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

3

22 శనివారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in

# సంపాదకీయం

## ప్రియాంక బెటర్ ఛాయిస్

పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తీరును గమనిస్తే..ప్రతిపక్షాలు సభను స్తంభించడం మినహా చేసిందేమీ లేదు. లోపలా, బయటా ప్రియాంక తీరు ఆశాజనకంగా ఉంది. ఆమె సపందర్భోచితంగా మాట్లాడుతున్నారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ గలుగు తున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగలరని భావించవచ్చు. పార్మలెంటులో సమస్యలపై ఆమె అవగాహనతో మాట్లాడుతున్నారు. ఎందుకంటే రాహుల్ కేవలం మోడీ లక్ష్యంగా చేస్తున్న విమర్శలు పెద్దగా ఆకట్టుకోలేక పోతున్నాయి. మోడీని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. లోక్‌సభలో అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. గత సమావేవాల్లో వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించండ లేదు. డీ లిమిటేషన్‌పై మళ్లీ పార్లమెంట్ పెడితే ప్రియాంకను ముందు పటెట్టం మంచిది. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం చేయగలదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధం ఆకట్టుకుంది. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరగాలి. సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటు న్నారో.. పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది విపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలు తుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులో ఆమెను ముందు నిలబెడితే మంచిది.

## నేరాల నియంత్రణలో వ్యాపారస్తులు భాగస్వాములు కావాలి





### -- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

నేరాల నియంత్రణలో వ్యాపారస్తులు పోలీసుల కు సహకరించాలని వరం గల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సూచించారు. సెంట్రల్ జోన్ పోలీసుల ఆధ్వర్యం లో వ్యాపారస్తులకు సీసీ కెమెరాల ప్రాధాన్యంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ప్రతి వ్యాపార సంస్థ వద్ద రోడ్డుపై దృశ్యా లు స్పష్టంగా కనిపించేలా నాణ్యమైన సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకోవాల ని, కనీసం 30 రోజుల బ్యా కప్ ఉండేలా చూసుకోవాల ని సూచించారు. సీసీ కెమె రాల నిఘా వల్ల నేరాల నియంత్రణ తో పాటు నేర స్తుల్లో భయం ఏర్పడుతుం దని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో క్షతగా త్రులను సకాలంలో ఆసు పత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి కేంద్ర ప్రభు త్వ 'రాహవీర్' పథకంకింద రూ.25 వేల నగదు పుర స్కారం అందిస్తామని తెలి పారు. కార్యక్రమంలో సెంట్ర ల్ జోన్ డీసీపీ దారా కవిత, ఏసీపీలు నర్సింగరావు, సత్యనారాయణతో పాటు పోలీసు అధికారులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## పెద్దనాన్న ఇంట్లో దొంగతనం.. నిప్పుపెట్టిన నిందితుడు

### రూ.2.42 లక్షల విలువైన సొత్తు స్వాధీనం..

### నిందితుడి అరెస్ట్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

సొంత పెద్దనాన్న ఇంట్లో దొంగతనం చేసి, నేరాన్ని కప్పిపుచ్చేందుకు ఇంటికి నిప్పుపెట్టిన నిందితుడిని ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన ఆత్మకూరు మండలం పెద్దా పూర్ గ్రామంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకా రం.. పెద్దాపూర్‌కు చెందిన నాగనబోయిన శివరాజ్ ఈ నెల 18న తన పెద్దనాన్న నాగనబోయిన రవి ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపు తొలగించి లోపలి కి ప్రవేశించాడు. బీరువా లోని సుమారు 3 తులాల బంగారు ఆభరణాలు, 42 తులాల వెండి ఆభరణా లు, రూ.20 వేల నగదు చోరీ చేశాడు. అనంతరం నేరంపై అనుమానం రాకుం డా ఇంటికి నిప్పుపెట్టి అక్క డి నుంచి పరారయ్యాడు. శుక్రవారం అక్కంపేట సమ్మక్క ఆర్చ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు శివరాజ్‌ను గుర్తించి అదుపులోకి తీసు కున్నారు. అతడి వద్ద నుం చి రూ.2.42 లక్షల విలువై న బంగారం, వెండి, నగదు, ఐక్యూ మొబైల్‌ఫోన్, హోండా షైన్ మోటార్‌సైకిల్ ను స్వాధీనం చేసుకున్నా రు. కుటుంబ, ఆస్తి వివాదా ల నేపథ్యంలో తనపై అను మానం రాకుండా నేరాన్ని మరొకరిపైకి మళ్లించేందు కు ఇంటికి నిప్పుపెట్టినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. గతంలోనూ దొంగతనం కేసులో జైలుకు వెళ్లి వచ్చి నట్లు పేర్కొన్నారు. నింది తుడిని రిమాండ్‌కు తరలించారు.



## జీవ వ్యర్థాలతో మానవాళికి పెనుముప్పు

**రచయిత: CH ప్రతాప్**

మనిషి అభివృద్ధి చెందుతున్న కొద్దీ వినియోగం పెరుగుతోంది. వినియోగం పెరిగిన కొద్దీ వ్యర్థాలూ పెరుగుతున్నాయి. వాటిలో సహజంగా కుళ్లిపోయే ఆహార అవశేషాలు, కూరగాయలు--పండ్ల వ్యర్థాలు, పశు వ్యర్థాలు వంటి జీవ వ్యర్థాలు పెద్ద భాగాన్ని ఆక్రమిస్తున్నాయి. ఇవి సక్రమంగా నిర్వహించకపోతే చెత్త సమస్యగా మాత్రమే కాకుండా ప్రజారోగ్య, పర్యావరణ సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది.ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం అంచనా ప్రకారం 2022లో ప్రపంచవ్యాప్తంగా 105 కోట్ల టన్నుల ఆహారం వృథా అయింది. అంటే వినియోగదారులకు అందుబాటులో ఉన్న ఆహారంలో దాదాపు ఐదో వంతు. రోజుకు ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లకు పైగా భోజనాలు వృథా అవుతున్నాయి. ఒకవైపు ఆహారం చెత్తకుప్పల్లోకి వెళ్తుంటే, మరోవైపు కోట్లాది మంది పోషకాహార లోపంతో బాధపడటం మానవ సమాజంలోని తీవ్రమైన వైరుధ్యం.ఆహారం వృథా కావడం అంటే ఆహారం మాత్రమే నష్టపోవడం కాదు. దానిని పండించడానికి వినియోగించిన నీరు, భూమి, విద్యుత్, శ్రమ, రవాణా వనరులు కూడా వృథా అవుతున్నాయి. డంప్‌యార్డుల్లో సేంద్రియ వ్యర్థాలు కుళ్లే సమయంలో మీథేన్ వంటి శక్తివంతమైన హరితగృహ వాయువులు విడుదలవుతాయి. ఆహార నష్టం, వృథా ప్రపంచ హరితగృహ వాయు ఉద్గారాల్లో సుమారు 8--10 శాతం వాటాను కలిగి ఉండటం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.భారత్‌లోనూ పరిస్థితి ఆందోళనకరమే. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి 2020--21 గణాంకాల ప్రకారం దేశంలో రోజుకు సుమారు 1.60 లక్షల టన్నుల ఘన వ్యర్థాలు ఉత్పత్తి కాగా, వాటిలో సగం మాత్రమే శుద్ధి చేయబడింది. సేంద్రియ వ్యర్థాలను మూలంలోనే వేరు చేయకపోవడం వల్ల తడి చెత్త మొత్తం వ్యర్థాన్ని కలుషితం చేసి పునర్వినియోగ అవకాశాలను తగ్గిస్తోంది. ఇక ఆసుపత్రుల నుంచి వెలువడే జీవవైద్య వ్యర్థాలు మరింత ప్రమాదకరం. సూక్ష్మజీవులు, రక్తం, ఔషధ అవశేషాలు, ఉపయోగించిన వైద్య పరికరాలు కలిసిన వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేస్తే అంటువ్యాధుల వ్యాప్తికి, నేల--నీటి కాలుష్యానికి దారితీసే ప్రమాదం ఉంది.ఈ సమస్యకు పరిష్కారం డంప్‌యార్డులను పెంచడం కాదు; వ్యర్థాన్ని పుట్టించే దశలోనే దాని నిర్వహణను ప్రారంభించడం. ఇళ్లలో తడి--పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేయాలి. తడి వ్యర్థంతో స్థానికంగా కంపోస్టు, బయోగ్యాస్ తయారీని విస్తరించాలి. హోటళ్లు, మార్కెట్లు, వాణిజ్య సంస్థల్లో ఆహార వ్యర్థాల ప్రత్యేక సేకరణకు ప్రాధాన్యం ఇవ్వాలి.జీవ వ్యర్థం చెత్త కాదు.. సరైన నిర్వహణతో అది ఎరువు, ఇంధనం, వనరుగా మారుతుంది. ప్రకృతి మనకు ఇచ్చిన వనరులను ఒకసారి ఉపయోగించి చెత్తకుప్పల్లో పూడ్చిపెట్టే సంస్కృతికి స్వస్తి చెప్పాలి. మనం వృథా చేస్తున్న ప్రతి ముద్ద వెనుక ఒక రైతు శ్రమ, ఒక చుక్క నీరు, ఒక ముక్క భూమి, ఒక ప్రపంచ పర్యావరణ వ్యయం దాగి ఉంది.వ్యర్థాన్ని తగ్గించడం బాధ్యత; దాన్ని వనరుగా మార్చడం భవిష్యత్తుపై మన బాధ్యత.

## దళితులపై దాడులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

దళితుల భూముల ఆక్రమ ణలు, దాడులు, దౌర్జన్యాల పై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి బాధి తులకు సత్వర న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ కమి షన్ చైర్మన్ బక్కి వెంకట య్య అధికారులను ఆదే శించారు. గురువారం కలెక్ట ర్ డాక్టర్ సత్య శారద అధ్య క్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశం లో బాధితుల ఫిర్యాదులపై చర్చించారు. పలు కేసుల్లో పోలీసులు, రెవెన్యూ అధి కారులు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.దళిత రైతుల భూముల ఆక్రమణలు, దాడుల కేసు ల్లో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న పరిహారాలను వెంట నే అందించాలని ఆదేశిం చారు. సమస్యలను 10 రోజుల్లోగా పరిష్కరించాల ని, బాధితులకు సకాలం లో న్యాయం చేయకపోతే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.




## టాస్క్‌ఫోర్స్ దాడులు.. పీడీఎస్ బియ్యం పట్టివేత

### రూ.1.57 లక్షల విలువైన బియ్యం స్వాధీనం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకు న్నారు. విశ్వసనీయ సమా చారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు, కేయూసీ పోలీ సులతో కలిసి శుక్రవారం కేయూసీ పోలీస్‌స్టేషన్ పరి ధిలోని వడ్డేపల్లి మండలం కోమటిపల్లి తండాలో గంత జన్నయ్య ఇంటిపై దాడి చేశారు. ఈ సందర్భంగా ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 90 తెల్లని సంచు ల్లోని సుమారు 45 క్వింటా ళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. దీని విలువ సుమారు రూ. 1,57,500 ఉంటుందని తెలిపారు. ఈ వ్యవహారంలో గంత జన్న య్య (40)ను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యంతో పాటు నిందితుడిని తదు పరి చర్యల నిమిత్తం కేయూసీ పోలీసులకు అప్పగించారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎ. మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ జి. బాబులాల్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు.



# సాలిగూడెంలో ప్రతి గడపకూ కూటమి సంక్షేమ విజయాలు!

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 'గడప గడపకూ' కార్యక్రమం

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ పాలనా ఫలాలను వివరిస్తూ ప్రధాన కార్యదర్శి రెబ్బా ధర్మరావు జోరుగా ప్రచారం

**సాలిగూడెం ఆగష్టు 21(ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా, టి. నర్సాపురం మండలం సాలిగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'గడప గడపకూ' కార్యక్రమం అత్యంత ఉత్సా హంగా మరియు విజయవంత ంగా నిర్వహించబడింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి విజయాలను ప్రతి ఇంటికీ తీసుకువెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రెబ్బా ధర్మరావు సాలిగూడెం గ్రామంలోని ప్రతి గడపకూ స్వయంగా వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌ల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు .కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన పేద ప్రజల గడపలకే అందుతున్న తీరును ప్రధాన కార్యదర్శి ప్రజలకు వివరించారు. గ్రామంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లిన ప్రధాన కార్యదర్శి స్థానిక ప్రజల సమస్యలను ఓపికగా ఆలకించి, వాటి పరిష్కారానికి తక్షణ హామీలు ఇవ్వడం పట్ల గ్రామస్తులు సంతోషం తెలిపారు.



# సీసీటీవీ కెమెరాలో బట్టబయలైన దారుణం: పసిపిల్లాడి మీద ఉగ్రరూపం చూపించిన ఉపాధ్యాయురాలు..

## ఒడిలోనే కుప్పకూలిన పసిప్రాణం!

## బడిలో భయం వద్దు.. అనురాగమే ముద్దు!




**విశాఖపట్నం। ఆగష్టు 21 (ప్రజా వీక్షణం):**

విశాఖపట్నంలోని 'లిటిల్ గార్డెన్ స్కూల్'లో ఎల్‌కేజీ చదువుతున్న ఆరేళ్ల బాలుడు ప్రణయ్ తేజ్ పాఠశాలలోనే ప్రాణాలు కోల్పోయాడని, ఈ ఘటన తీవ్రంగా అందరిని కలచివేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. జ్ఞానాన్ని, సత్ప్రవర్తనను నేర్పించాల్సిన ఒకటో తరగతి గదిలో, ఓ ఉపాధ్యాయురాలు పసిపిల్లాడి మీద ఉగ్రరూపం చూపించి కొట్టడం వల్ల, భయపెట్టడం వల్ల ఆరేళ్ల పసిబాలుడు ప్రాణాలు కోల్పోవడం ప్రతి ఒక్కరి చేత కన్నీరు తెప్పిస్తోంది. పాఠశాలలో జరిగిన ఈ విషాదకర ఘటనకు సంబంధించిన సీసీటీవీ కెమెరా దృశ్యాలు ప్రస్తుతం వెలుగులోకి రాగా, ఆ పసివాడి చివరి క్షణాలు చూసిన ప్రతి ఒక్కరి గుండె తరుక్కుపోతోంది.

**ఘటన వివరాలు :**

సుదీర్ఘ కుటుంబ ప్రయాణం ముగించుకుని తీవ్ర అలసటతో ఉన్న ఆ పసివాడి పరిస్థితిని, హోంవర్క్ సంగతిని పట్టించుకోకుండా బడికి పంపడం తల్లిదండ్రుల వైపు నిర్లక్ష్యమైతే... బడిలో ఎదురైన పరిణామాలు మరింత విచారకరమని పేర్కొన్నారు. పాఠశాలలో అసలు ఏం జరిగిందనే దానిపై బాలుడి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేయడంతో, యాజమాన్యం సీసీటీవీ కెమెరా పుటేజీని పరిశీలించాల్సి వచ్చింది. ఆ దృశ్యాల్లో కనిపించిన దృశ్యాలు అత్యంత బాధాకరంగా ఉన్నాయి. తరగతి గదిలో మొదటి బెంచీలో కూర్చున్న ఆ పసివాడు తీవ్ర భయంతో వణికిపోతూ, చేతులు ఊపుతూ, హోంవర్క్ పుస్తకం పట్టుకుని ఉపాధ్యాయురాలి వద్దకు వెళ్లే సమయానికే ఏడుస్తున్నాడు.ప్రణయ్ తేజ్ హోంవర్క్ చేయలేదన్న కోపంతో పాఠశాల ఉపాధ్యాయురాలు ఆ చిన్న బాబుని కాలర్ లాగి చెంపపై గట్టిగా కొట్టి తిట్టేసరికి, ఆ పసివాడు తీవ్ర భయాందోళనకు గురై గుక్కపట్టి ఏడ్చాడు. ఆ భయానికి, లోపలి ఆఘాతానికి తాళలేక ఒక్కసారిగా కుప్పకూలిపోయి ఆ ఉపాధ్యాయురాలి ఒడిలోనే స్పృహతప్పి పడిపోయాడు. ఆ బాలుడిని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఉపాధ్యాయురాలు కొట్టడం వల్లే తమ బిడ్డ భయంతో చనిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ప్రణయ్ తేజ్ తల్లిదండ్రులు, బంధువులు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తుండగా, పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**పసి మనస్సులపై భయపు నీడలు -**

చిన్నపిల్లల మెదడు, నాడీ వ్యవస్థ చాలా వేగంగా పెరుగుతుంటాయని నిపుణులు గుర్తుచేశారు. పిల్లలు విపరీతమైన భయానికి లేదా దెబ్బలకు గురికావడంతో వారి శరీరంలో ఒత్తిడిని కలిగించే హార్మోన్లు ఒక్కసారిగా విడుదలవుతాయి. దీనివల్ల రక్తపోటు అకస్మాత్తుగా పెరిగి, శ్వాస తీసుకోవడం కష్టమై, గుండె ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. ప్రయాణ అలసటతో ఉన్న ప్రణయ్ తేజ్, తరగతి గదిలో తీవ్రమైన మానసిక భయానికి గురికావడం వల్ల ఈ నాడీ సంబంధిత ఆఘాతంతోనే ప్రాణాలు కోల్పోయాడని, హోంవర్క్ పూర్తి చేయకపోతే ఉపాధ్యాయురాలు కొడుతుందనే భయమే ఆ పసిగుండెను ఆపేసిందని ఆందోళన వ్యక్తమైంది.

**తరగతి గదుల్లో పెరుగుతున్న హింస - గత దారుణ ఉదంతాలు**

ఇలాంటి ఘటనలు విశాఖపట్నంతోనే ఆగిపోలేదు. గతంలోనూ దేశవ్యాప్తంగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల వేధింపుల కారణంగా ఎంతోమంది అమాయక విద్యార్థులు బలయ్యారు:

2010 (కలకత్తా): హోంవర్క్ చేయలేదని ప్రిన్సిపాల్ బెత్తంతో కొట్టడంతో రౌవిత్ రంజన్ అనే ఎనిమిదో తరగతి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు.

2017 (హైదరాబాద్): మల్కాజ్‌గిరిలో హోంవర్క్ చేయలేదనే కోపంతో చిన్నారిని ఎండలో గంటల తరబడి మోకాళ్లపై నిలబెట్టడంతో వడదెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయింది.

2022 (రాజస్థాన్): నీటి కుండను తాకాడని ఉపాధ్యాయుడు కొట్టడంతో తొమ్మిదేళ్ల బాలుడు మెదడులో రక్తస్రావమై చనిపోయాడు.

2022 (ఉత్తరప్రదేశ్): స్పెల్లింగ్ తప్పు రాశాడని పదో తరగతి విద్యార్థిని ఉపాధ్యాయుడు కొట్టడంతో మృతి చెందాడు.








**చట్టాలు ఉన్నా... అమలులో వైఫల్యం:**

విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాలలో పిల్లలను కొట్టడం, మానసికంగా వేధించడం చట్టరీత్యా నేరమని స్పష్టమవుతోంది. మొదటిసారి తప్పు చేస్తే జరిమానా, మళ్లీ చేస్తే మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే చట్టం ఉన్నా క్షేత్రస్థాయిలో అమలు నామమాత్రంగానే ఉంది. చిన్నతనంలో ఇలాంటి హింసను ఎదుర్కొన్న పిల్లల్లో పెద్దయ్యాక మానసిక కుంగుబాటు, గుండె మరియు నాడీ సంబంధిత జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**చదువుతో పాటు క్రమశిక్షణ - మోతాదు మారుతున్న ఒత్తిడి:**

జ్ఞానార్జనకు, భవిష్యత్తు రూపకల్పనకు చదువు ఎంత ముఖ్యమో, పిల్లలకు క్రమశిక్షణ నేర్పడం కూడా అంతే ముఖ్యమని అభిప్రాయపడ్డారు. అయితే, నేడు ప్రైవేట్ పాఠశాలలు ర్యాంకులు మరియు మార్కుల సాధనే లక్ష్యంగా పిల్లలపై మోయలేని పుస్తకాల భారాన్ని మోపుతున్నాయి. కేవలం చదువు పేరుతో గంటల తరబడి కుర్చీలకు కట్టేసి, విపరీతమైన గృహపాఠాల ఒత్తిడిని రుద్దుతున్నాయి. పాఠశాల అంటే విద్యను అభ్యసించే ప్రదేశం కావాలి కానీ, నిరంతరం భయాన్ని పెంచే ప్రెషర్ కుక్కర్‌లా మారుతోంది. ఉపాధ్యాయులు బోధనలోని ఆనందాన్ని, విజ్ఞానాన్ని అందించడంలో విఫలమై, కేవలం శిక్షల ద్వారా మాత్రమే చదివించాలనే తప్పుడు పద్ధతిని అనుసరిస్తున్నారు.

**తల్లిదండ్రుల పాత్ర - మారాల్సిన దృక్పథం:**

ఉపాధ్యాయులదే కాకుండా తల్లిదండ్రుల ఆలోచనా విధానం కూడా మారాలని సూచించారు. తమ పిల్లలు కూడా అన్నింట్లోనూ మొదటి స్థానంలో నిలవాలనే ఉద్దేశంతో విపరీతమైన అంచనాలను వారిపై రుద్దకూడదు. బడి నుంచి అలసిపోయి వచ్చిన పిల్లల మానసిక స్థితిని అర్థం చేసుకోకుండా, హోంవర్క్ పూర్తి చేయమని బలవంతం చేయడం, చదువులో వెనుకబడితే మందలించడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం కోల్పోయి భయం పెరుగుతుంది. పిల్లలకు చదువు ఎంత అవసరమో, వారి వయసుకు తగిన విశ్రాంతి, మానసిక ప్రశాంతత కూడా అంతే ముఖ్యమని తల్లిదండ్రులు గుర్తించాలి. ఈ ప్రైవేట్ పాఠశాలలో సీసీటీవీ కెమెరా ఉంది కాబట్టే ఈ నిజం బయటపడింది, మరి ఎలాంటి నిఘా లేని ప్రభుత్వ బడుల్లో ఎన్ని నిశ్శబ్ద రోదనలు అణగిపోతున్నాయని ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ చిన్నారి విషయం వెలుగులోకి వచ్చింది, కానీ రోజూ భయంతో బతికుండగానే నలిగిపోతున్న చిన్నారుల పరిస్థితి ఏమిటి పాఠశాల అంటే పిల్లలను భయపెట్టే ప్రదేశం కాకూడదు, క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించే విజ్ఞాన కేంద్రం కావాలి. ఉపాధ్యాయులను ఎంపిక చేసేటప్పుడు సబ్జెక్టుపై పట్టుతో పాటు బాలల మనస్తత్వ శాస్త్రం, కోప నియంత్రణలో ప్రత్యేక శిక్షణ తప్పనిసరి చేయాలి. నిబంధనలు ఉల్లంఘించి పిల్లలను హింసించే ఉపాధ్యాయులపై, పర్యవేక్షించని యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. భయంతో విధేయతను సాధించే క్రూరమైన పద్ధతిని మార్చుకుని, అభ్యసనలో ప్రేమను, అనురాగాన్ని జోడించి విద్యాబుద్ధులు నేర్పే సంస్కృతిని తీసుకురావడమే ప్రణయ్ తేజ్ లాంటి పసిప్రాణాలకు మనం అర్పించే నిజమైన నివాళి.

# రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

## చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో జనసేన నాయకుడు విన్నకోట సురేష్

**బాపట్ల : ఆగస్టు 21 ( ప్రజా వీక్షణం )**

మెగాస్టార్ పద్మ విభూషణ్ డాక్టర్ కొణిదెల చిరంజీవి జన్మదిన వారోత్సవాలను పురస్కరించుకుని రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు విన్నకోట సురేష్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంకులో అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ..... చిరంజీవి గారి పుట్టినరోజు వేడుకలను అభిమానులు సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. చిరంజీవి అభిమానులు ఎప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటారని, రక్తదానం వంటి కార్యక్రమాలు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉంటాయని అన్నారు. రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షుడు, బాపట్ల ఏఎంసీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, జనసేన బాపట్ల పట్టణ నాయకుడు కారుమూరి అంజనేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. జై చిరంజీవ.. జై జై చిరంజీవ అంటూ అభిమానులు నినాదాలు చేశారు.




# ఏరియా ఆసుపత్రిలో చిన్న పిల్లల వార్డును సందర్శించిన గుండ్రెడ్డి శ్రీహరి

**బాపట్ల : ఆగస్టు 21 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ కమిటీ మెంబెర్ గుండ్రెడ్డి శ్రీహరి శుక్రవారం ఆసుపత్రిలోని చిన్న పిల్లల వార్డును సందర్శించి పిల్లల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆసుపత్రిలో క్లీనింగ్ మరియు పరిశుభ్రతను పరిశీలించారు. ఆసుపత్రిని ప్రతి రోజు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.



# పూండ్లలో 133 కేసులపై తహసీల్దార్ సలీమా ఎస్ఐఆర్ విచారణ

**బాపట్ల : ఆగస్టు 21 ( ప్రజా వీక్షణం )**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా బాపట్ల మండలం పూండ్ల గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 5లో శుక్రవారం విచారణ కొనసాగుతోంది. లాజికల్ డిస్క్రెపెన్సీలు, మ్యాపింగ్ లేని కేసులకు సంబంధించి నోటీసులు అందుకున్న 133 మంది కేసులను తహసీల్దార్ సలీమా ఆధ్వర్యంలో అధికారులు విచారిస్తున్నారు. నోటీసులు అందుకున్న వ్యక్తులు విచారణకు హాజరై తమకు సంబంధించిన వివరాలు, అవసరమైన ఆధారాలను అధికారులకు సమర్పిస్తున్నారు. అధికారులు సమర్పించిన పత్రాలు, ఓటర్ల జాబితాలోని వివరాలను పరిశీలించి ప్రతి కేసును నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఓటర్ల వివరాల్లో ఉన్న లాజికల్ డిస్క్రెపెన్సీలు, మ్యాపింగ్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఈ విచారణ చేపట్టారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా,ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించడమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సలీమా సంబంధిత కేసులను పరిశీలిస్తూ,నోటీసులు అందుకున్న వ్యక్తుల నుంచి వివరాలు,ఆధారాలను స్వీకరించి వాటిని రికార్డులతో సరిపోల్చి పరిశీలిస్తున్నారు. అవసరమైన ఆధారాలను సమర్పించడం ద్వారా తమ కేసులను సక్రమంగా పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తున్నారు. పూండ్ల పోలింగ్ స్టేషన్ పరిధిలో కొనసాగుతున్న ఈ విచారణలో 133 కేసులను ఒక్కొక్కటిగా పరిశీలించి, అర్హత మరియు అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టనున్నారు. సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ఈ విచారణ కీలకంగా మారింది.



ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

22 శనివారం ఆగస్టు 2026

5

www.prajaveekshanam.in

# అధికారులరా.. రైతుల గోడు పట్టదా?

## అల్లూరు గ్రామ రైతులకు సాగునీరు అందించాలని ఇరిగేషన్ అధికారులను కోరిన రైతులు

బాపట్ల : ఆగష్టు 21 ( ప్రజా వీక్షణం )

బాపట్ల నియోజకవర్గం,పిట్టలవాని పాలెం మండలంలో అల్లూరు గ్రామ రైతులు వ్యవసాయం కోసం పరితపిస్తూ ఉన్నారు. కానీ ఇరిగేషన్ కాలువ ద్వారా తమ గ్రామానికి అందాల్సిన సాగునీటిని రేపల్లె నియోజకవర్గంలోని పెద్దపల్లి గ్రామానికి మళ్లించడంతో అల్లూరు గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు సాగునీరు అందకపోవడంతో వ్యవసాయం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు.అల్లూరు గ్రామ రైతులు మాట్లాడుతూ గతంలో ఇరిగేషన్ కాలువ ద్వారా తమ గ్రామానికి సాగునీరు అందేదని తెలిపారు. ప్రస్తుతం తమకు రావాల్సిన నీటిని పెద్దపల్లి గ్రామానికి మళ్లించడంతో అల్లూరు రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అల్లూరు గ్రామంలో ప్రస్తుతం కేవలం 10 ఎకరాల్లో మాత్రమే వ్యవసాయం జరిగిందని, అదే పెద్దపల్లి గ్రామంలో 500 ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని రైతులు పేర్కొన్నారు. సాగు విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి పంపిణీపై అధికారులు న్యాయంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.తమ పంటలకు నీరు అందకపోతే పెట్టుబడులు నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. అధికారుల దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లేందుకు ఇరిగేషన్ అధికారి కార్యాలయానికి వచ్చామని చెప్పారు.అల్లూరు గ్రామ రైతులకు న్యాయం చేసి, ఇరిగేషన్ కాలువ ద్వారా సాగునీరు అందించాలని, నీటి మళ్లింపుపై అధికారులు తక్షణమే పరిశీలన చేసి సమస్యను పరిష్కరించాలని రైతులు విజ్ఞప్తి చేశారు.




# బాపట్ల రెడ్ క్రాస్ భవనంలో ఉచిత హోమియో వైద్య శిబిరం

బాపట్ల : ఆగష్టు 21 ( ప్రజా వీక్షణం )

శుక్రవారం బాపట్ల జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంనందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మరియు జిల్లెలమూడి ప్రభుత్వ హోమియో వైద్యురాలు డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి రోగులను పరిశీలించి,అనంతరం ఉచిత హోమియో మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఉచిత హోమియో వైద్య శిబిరంలో అన్ని రకాల దీర్ఘకాలిక మరియు తరుణ వ్యాధులకు, అలాగే వీటితో పాటు ఎక్కడా తగ్గని మొండి వ్యాధులకు అత్యుత్తమైన ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, కావున బాపట్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత హోమియో వైద్య శిబిర సేవలను వినియోగించుకొని,సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# పాలిటెక్నిక్ విద్యలో టాపర్‌గా నిలిచిన కొయ్యలగూడెం యువకుడు...

## శశి విద్యా సంస్థ విద్యార్థి ఆకాష్ అద్భుత ప్రతిభ !

కొయ్యలగూడెం ఆగష్టు 21(ప్రజా వీక్షణం)



పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని ప్రసిద్ధ శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్‌లో పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం హరిజనపేటకు చెందిన పర్తి ఆకాష్ అసాధారణ ప్రతిభ కనబరిచారు. కళాశాల స్థాయిలో జరిగిన పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని దక్కించుకుని కళాశాల కీ, తన తల్లిదండ్రులకీ గర్వకారణంగా నిలిచారు .సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి, పట్టుదలతో చదివి సాంకేతిక విద్యలో సత్తా చాటడం విశేషం. ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం హరిజనపేటకు చెందిన ఈ యువకుడు, తన కఠిన శ్రమతో శశి కళాశాలలో ద్వితీయ సంవత్సరం డిప్లొమా ప్రథమ స్థానాన్ని సాధించారు. పేదరికమే లక్ష్యానికి అడ్డంకి కాదని, కష్టపడి చదివిస్తే గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా సాంకేతిక రంగంలో అద్భుతాలు సృష్టించవచ్చని ఆకాష్ నిరూపించారు.ఈ సందర్భంగా ప్రథమ స్థానంలో నిలిచిన పర్తి ఆకాష్‌ను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ అరుదైన విజయం సాధించిన ఆకాష్‌ను స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు అభినందించడంతో కొయ్యలగూడెం ప్రాంతంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# ములకలపల్లిలో ఘనంగా 'నేను సైతం చేయూత - విద్యా యాత్ర'





## కమలాపురం ట్రైబల్ రెసిడెన్షియల్ పాఠశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ములకలపల్లి ఆగష్టు 21(ప్రజా వీక్షణం)

అశ్వారావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా విద్యా యాత్ర మన ఎమ్మెల్యే – మన బడి అనే నూతన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కమలాపురం గ్రామంలోని ట్రైబల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా నూతన బోరువెల్ మరియు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందించే బోధన, తరగతి గదుల నిర్వహణ మరియు మౌలిక వసతులను నిశితంగా పరిశీలించారు.ఈ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులతో కలిసి కూర్చుని వారికి భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటించి, వారి భవిష్యత్తు లక్ష్యాల గురించి ఆరా తీస్తూ విద్యాబుద్ధులు నేర్పించి మార్గదర్శనం చేశారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. యువతి మృతి

## కారు ఢీకొని సేల్స్‌గర్ల్ దుర్మరణం.. డ్రైవర్ అదుపులో

హైదరాబాద్, ఆగస్టు 21 (ప్రజా వీక్షణం)

ఇనార్బిట్ మాల్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువతి మృతి చెందింది. రోడ్డు దాటుతున్న సమయంలో వేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన ఆమె ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.2026 ఆగస్టు 16న మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మృతురాలు భారతి ముఖి (26) మాదాపూర్ ఇనార్బిట్ మాల్‌లోని లైఫ్‌స్టైల్ స్టోర్‌లో సేల్స్‌గర్ల్‌గా పనిచేస్తోంది. సంఘటన రోజున తన సహోద్యోగి పూజా అశోక్‌తో కలిసి ఐటీసీ కోహినూర్ సమీపానికి భోజనం తీసుకురావడానికి వెళ్లింది. అనంతరం తిరిగి ఇనార్బిట్ మాల్ వైపు వస్తుండగా మాల్ ఎదురుగా రోడ్డు దాటుతున్న సమయంలో TG-09-G-0666 నంబరు గల కారు ఆమెను ఢీకొట్టింది. ప్రమాదంలో భారతి ముఖికి తలకు తీవ్ర రక్తస్రావ గాయం కావడంతో వెంటనే జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.






**అదుపులో యాక్సిడెంట్ కి కారణమైన కారు డ్రైవర్..**

అందిన ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 1238 /2026గా బీఎన్ఎస్ సెక్షన్ 106(1) కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో ప్రమాద సమయంలో కారును నడిపింది లింగమనేని సంజుష్ (21)గా పోలీసులు గుర్తించారు. అతడు హైటెక్‌సిటీ, మాదాపూర్‌కు చెందినవాడని, వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రమాదం జరిగిన రోజే అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షతో పాటు డ్రగ్ పరీక్ష నిర్వహించారు. రక్త నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్-ఎల్)కు పంపించారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ప్రస్తుతం పోస్టుమార్టం (పిఎంఈ) నివేదికతో పాటు ఇతర ఆధారాలను సేకరిస్తూ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.కె.వి. సుబ్బారావు, ఎస్పై/ఎస్‌హెచ్‌ఓ, మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఫోన్: 87126 63100

# రూ.2.49 కోట్లతో రంగారెడ్డి నగర్‌లో సీసీ రోడ్ల పనులు





## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేకేపీ.వివేకానంద్.. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, ప్రజా వీక్షణం:

నియోజకవర్గంలో మౌలిక వసతులను మెరుగుపరుస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్‌లో రూ.2.49 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు.

**ఐదు ప్రాంతాల్లో పనులు..**

127వ రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని ఇందిరాగాంధీ నగర్‌లో రూ.48 లక్షలు, గురుమూర్తి నగర్‌లో రూ.29 లక్షలు, గిరి నగర్‌లో రూ.90 లక్షలు, రంగారెడ్డి నగర్‌లో రూ.60 లక్షలు, పంచశీల కాలనీలో రూ.22.70 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆయా కాలనీల్లో పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి మౌలిక వసతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా గత 12 ఏళ్లగా కోట్లాది రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల మార్పు, తాగునీటి సరఫరా మెరుగుదల, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతోపాటు కాలనీల భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ నియోజకవర్గాన్ని ఆదర్శం గా తీర్చిదిద్దుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్పందన, ఏసీపీ గిరి ప్రసాద్, సీఐ శ్రీనివాస్‌రావు, వాటర్ వర్క్స్ డీజీఎం వికాస్, ఏఈ అభిరామ్, మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎర్వ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌తో పాటు స్థానిక నాయకులు ఓంకార్‌రెడ్డి, క్రాంతి యాదవ్, ఎర్వ సాయికిరణ్ (బంటి), గౌసుద్దీన్, ఇబ్రహీం, సురేష్‌గౌడ్, సంపత్, సాయి నేత, ఆంజనేయులు, నాగార్జున, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ వరలక్ష్మి వ్రతం సందర్బంగా పండు,తాంబులం అందజేసిన రజని

**బాపట్ల : ఆగష్టు 21 ( ప్రజా వీక్షణం )**

శుక్రవారం బాపట్ల మండలం రామ్ నగర్ లోని దుర్గమ్మ గుడి దగ్గర శ్రావణ వరలక్ష్మి వ్రతం సందర్భంగా సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని శుభాకాంక్షలు తెలియజేసి,భక్తులకు పండు,తాంబులం మరియు గిఫ్ట్ లను అందజేశారు.అలాగే అక్కడ ఒక మాతృమూర్తిని శాలువాతో సత్కరించి,ఆశీస్సులు అందుకున్నారు.



# పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌ను దెబ్బతీసే జీవో 97ను వెంటనే రద్దు చేయాలి:

## నేడు బి. ఆర్. ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు

## - మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

**అశ్వారావుపేట:ఆగస్టు 22(ప్రజా వీక్షణం)**



పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్‌కు తీవ్ర నష్టం కలిగించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన అశ్వారావు పేట నియోజకవర్గంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్యారంగానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ముప్పుగా మారిన జీవో 97ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ జీవోకు వ్యతిరేకంగా ఈ రోజు అనగా 22వ తేదీన బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. విద్యార్థి, యువజన విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ నిరసనల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు ఈ రోజు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తాటి వెంకటేశ్వర్లు కోరారు.

# చింతల్‌లో రూ.96 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## రంగనగర్‌లో స్టామ్‌వాటర్ డ్రైన్.. దుర్గయ్యనగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (ప్రజా వీక్షణం):**

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో చింతల్ పరిధిలోని రంగనగర్, దుర్గయ్యనగర్ కాలనీల్లో రూ.96 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు శ్రీశైలం గౌడ్ తెలిపారు.రంగనగర్‌లో రూ.60 లక్షల వ్యయంతో వరద నీటి పారుదల కోసం స్ట్రామ్‌వాటర్ డ్రైన్ నిర్మాణం, దుర్గయ్యనగర్‌లో రూ.36 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టనున్నారు. ఆయా పనులకు శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో తాను చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబికి కృతజ్ఞతలు తెలిపారు.

**తాగునీటి సరఫరా పెంచాలని విజ్ఞప్తి**

అనంతరం కాలనీవాసులు స్థానిక సమస్యలను శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా సమయాన్ని పెంచాలని కోరారు. దీనిపై స్పందించిన ఆయన జలమండలి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడంతో పాటు మంచినీటి సరఫరా సమయాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మధు, లక్ష్మణ్, నాగరాజు, అఖిల్‌గౌడ్, సాయి యాదవ్, అనంతరావు, పద్మ, లాల్ మేస్త్రి, దుర్గయ్యనగర్ కాలనీ అధ్యక్షుడు సురేష్, అక్బర్, నాగేశ్వరరావు, షేక్‌మీర్, రూప, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# 30 ఏళ్లుగా త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు

## అధికారులతో మాట్లాడిన ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శేఖర్‌యాదవ్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (ప్రజా వీక్షణం):**

దేవమ్మ బస్తీలోని కొన్ని గల్లీల్లో గత 30 ఏళ్లుగా త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలిపారు. వారి విజ్ఞప్తి మేరకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జేకే శేఖర్‌యాదవ్ బస్తీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను శేఖర్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. బస్తీలోని కొన్ని ప్రాంతాలకు ఇప్పటివరకు త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం అందలేదని వివరించారు. స్పందించిన ఆయన సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. త్వరలోనే ఆయా గల్లీల్లో త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని శేఖర్‌యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ నరేందర్‌రెడ్డి, సిద్ధిరామిరెడ్డి, సత్యనారాయణ, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన కొలను హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (ప్రజా వీక్షణం):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు శివారెడ్డి వివాహ వేడుకలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని హన్మంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ వేడుకలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా నాయకులు, వివిధ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



# కుటుంబ సమేతంగా అంతర్వేది స్వామివారిని దర్శించుకున్న వడ్డీ రఘురాం నాయుడు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజా వీక్షణం)**

అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో కొద్దిసేపు గడిపి, వేద పండితులు స్వామివారి విశేషాలను వివరించటంతో పాటు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ అధికారులు అందించిన తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా రఘురామ్ నాయుడు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దర్శనం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని, సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యం, సుభిక్షం నెలకొనాలని స్వామివారిని ప్రార్థించినట్లు వివరించారు.



# ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడమే అభివృద్ధి

## రంగారెడ్డి నగర్‌లో రూ.60.70 లక్షల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (ప్రజా వీక్షణం):**

ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే నిజమైన అభివృద్ధి అని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్‌లో రూ.60.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, నాలా స్లాబ్ నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. 127వ రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని వెంకట్రామిరెడ్డి నగర్‌లో రూ.18.40 లక్షలు, గాంధీనగర్‌లో రూ.32 లక్షలు, మారుతినగర్‌లో రూ.10.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, నాలా స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయా కాలనీల్లో పాదయాత్ర నిర్వహించి స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 12 ఏళ్లుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం అక్కడక్కడ మిగిలిపోయిన సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల పనులను గుర్తించి దశలవారీగా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో డివిజన్‌లోని అన్ని కాలనీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ స్పందన, వాటర్‌వర్క్స్ డీజీఎం వికాస్, ఏఈ అభిరామ్, మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎర్వ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, జల్దా లక్ష్మీనాథ్, లక్ష్మణ్‌గౌడ్, కార్తీక్‌గౌడ్, బాలు నేత, సాయి నేత, అల్లావుద్దీన్, శ్రీనివాస్‌గౌడ్, జ్ఞానేశ్వర్, రాజిరెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వీరన్న, సోనూ తదితరులు పాల్గొన్నారు.




# అశోకును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే..

**దేవరకద్ర ఆగస్టు 21 ప్రజావి క్షణం**

మున్సిపాలిటీ కేంద్రంలో టెంట్ హౌస్ అశోక్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన టెంట్ హౌస్ అశోకును శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పరమర్శించారు. ఆయన వెంట మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారికి ఘనంగా పూజలు...

**దేవరకద్ర ఆగస్టు 21 ప్రజావి క్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం అమ్మవారికి మహిళలు ఘనంగా పూజలు చేశారు. ఆలయ అర్చకులు హరి శంకర్ శర్మ అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకాలు చేసి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో మహిళలు కుంకుమ అర్చన కార్యక్రమాలు చేశారు. ఆలయ ప్రాణంలో పల్లకి సేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.





ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

22 శనివారం ఆగస్టు 2026

7

www.prajaveekshanam.in

# కేసీఆర్‌పై అభిమానంతో 300 కి.మీ. పాదయాత్ర

**వాంకిడి నుంచి ఎర్రవల్లికి ఇద్దరు సామాన్యుల సుదీర్ఘ నడక..**

**11 రోజుల పాటు రోజుకు సగటున 25 కి.మీ. ప్రయాణం..**

**కేసీఆర్‌ను కలిసి అభిమానాన్ని చాటుకున్న వైనం**

ఎర్రవల్లి, ఆగస్టు 21, (ప్రజా వీక్షణం):

రాజకీయ నాయకులపై అభిమానాన్ని సాధారణంగా సభలు, సమావేశాలు, ర్యాలీల రూపంలో వ్యక్తం చేస్తుంటారు. కానీ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి ప్రాంతానికి చెందిన ఇద్దరు సామాన్యులు మాత్రం తమ అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును కలుసుకోవాలన్న ఆకాంక్షతో వాంకిడి నుంచి ఎర్రవల్లి వరకు సుమారు 300 కిలోమీటర్ల మేర కాలినడకన ప్రయాణించారు. ఆటో డ్రైవర్ జాడి తిరుపతి, హోటల్ కార్మికుడు దుర్గం శంకర్ 11 రోజులపాటు సాగిన ఈ పాదయాత్రలో రోజుకు సగటున 25 కిలోమీటర్ల మేర నడిచి ఎట్టకేలకు ఎర్రవల్లికి చేరుకున్నారు.కేసీఆర్ పాలనలో తమ ప్రాంతానికి జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఉన్న అభిమానమే ఈ పాదయాత్రకు కారణమని తిరుపతి, శంకర్ తెలిపారు. ముఖ్యంగా వాంకిడి ప్రాంతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సుమారు 350 ఇళ్లకు పట్టాలు అందించిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ఆ సమయంలో పేద కుటుంబాలకు కలిగిన ప్రయోజనాన్ని ప్రత్యక్షంగా చూసిన తమకు కేసీఆర్‌పై ప్రత్యేక అభిమానం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆ అభిమానంతోనే తమ నాయకుడిని స్వయంగా కలిసి అభినందించాలన్న ఉద్దేశంతో ఇంతదూరం నడిచి వచ్చినట్లు చెప్పారు. వాంకిడి నుంచి ప్రారంభమైన పాదయాత్రలో పలు ప్రాంతాల మీదుగా ప్రయాణిస్తూ ఎర్రవల్లికి చేరుకున్నారు. ప్రయాణంలో ఎండ, అలసట, శారీరక ఇబ్బందులు ఎదురైనా తమ లక్ష్యాన్ని మాత్రం విరమించుకోలేదని వారు తెలిపారు. మార్గమధ్యంలో పలువురు స్థానికులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వారిని పలకరించి యాత్ర గురించి తెలుసుకున్నారు. తమ ప్రయాణం వెనుక ఎలాంటి రాజకీయ పదవి లేదా వ్యక్తిగత ప్రయోజనం లేదని, కేసీఆర్‌పై ఉన్న అభిమానాన్ని ఆయనకు తెలియజేయడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. 11 రోజుల సుదీర్ఘ పాదయాత్ర అనంతరం ఎర్రవల్లికి చేరుకున్న తిరుపతి, శంకర్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా తమ పాదయాత్రకు సంబంధించిన వివరాలను ఆయనకు వివరించారు. వాంకిడి నుంచి కాలినడకన సుమారు 300 కిలోమీటర్లు ప్రయాణించి తనను కలిసేందుకు వచ్చిన అభిమానులను కేసీఆర్ ఆప్యాయంగా పలకరించినట్లు వారు తెలిపారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ఇంతదూరం నడిచి రావడంపై అభినందించినట్లు చెప్పారు. కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి కావాలన్నదే తమ ఆకాంక్ష అని తిరుపతి, శంకర్ తెలిపారు. గతంలో తమ ప్రాంతానికి అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని ఆయనపై తమకు నమ్మకం ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని కోరుకుంటున్నామని తెలిపారు. తమ పాదయాత్ర ద్వారా ఎలాంటి రాజకీయ లబ్ధి పొందాలన్న ఉద్దేశం లేదని, కేవలం తమ అభిమాన నాయకుడిని కలిసి తమ మనసులోని మాటను




చెప్పాలన్న ఉద్దేశంతోనే ఈ ప్రయాణం చేపట్టామని వెల్లడించారు.రాజకీయంగా చూస్తే ఈ ఘటనకు మరో కోణం కూడా ఉంది. బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిన తర్వాత కూడా కేసీఆర్‌పై వ్యక్తిగతంగా ఉన్న అభిమానాన్ని కొందరు కార్యకర్తలు, సామాన్యులు వివిధ రూపాల్లో వ్యక్తం చేస్తున్నారు. వాంకిడి నుంచి ఎర్రవల్లి వరకు ఇద్దరు వ్యక్తులు సుమారు 300 కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించడం ఆ అభిమానానికి ఒక ఉదాహరణగా నిలిచింది. అయితే ఒక నాయకుడిపై వ్యక్తిగత అభిమానం ఉండటం, అదే అభిమానం ఎన్నికల సమయంలో రాజకీయ మద్దతుగా మారడం రెండూ వేర్వేరు అంశాలేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్న నినాదాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఇప్పటికే ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం, ప్రభుత్వంపై విమర్శలు వంటి అంశాలతో బీఆర్ఎస్ రాజకీయంగా ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో వాంకిడి నుంచి ఎర్రవల్లి వరకు సాగిన ఈ పాదయాత్ర పార్టీకి రాజకీయంగా ఎంతవరకు ఉపయోగపడుతుందన్నది పక్కన పెడితే, ఇద్దరు సామాన్యులు తమ అభిమాన నాయకుడిని కలిసేందుకు 11 రోజుల పాటు వందల కిలోమీటర్లు నడవడం మాత్రం ఆసక్తికర పరిణామంగా మారింది.రాజకీయాల్లో నాయకుల ప్రజాదరణను కొలిచేది కేవలం సభలకు వచ్చే జనసమూహం మాత్రమే కాదు. తమ అభిమానాన్ని వ్యక్తం చేసేందుకు సామాన్యులు తీసుకునే నిర్ణయాలు కూడా ఒక రకమైన భావోద్వేగాన్ని ప్రతిబింబిస్తాయి. వాంకిడి నుంచి ఎర్రవల్లి వరకు సాగిన ఈ పాదయాత్ర అలాంటి అభిమానానికి ప్రతీకగా నిలిచింది. కేసీఆర్‌పై తమకున్న నమ్మకాన్ని చాటేందుకు 300 కిలోమీటర్లు నడిచిన తిరుపతి, శంకర్ చివరకు తమ లక్ష్యాన్ని చేరుకుని తమ అభిమాన నాయకుడిని కలిశారు. ఇప్పుడు ఈ వ్యక్తిగత అభిమానం భవిష్యత్తులో విస్తృత రాజకీయ మద్దతుగా మారుతుందా లేదా అన్నది రానున్న కాలంలోనే స్పష్టమవుతుంది.

# ఇంటింట వైభవంగా శ్రావణ వరలక్ష్మి వ్రతం..

దేవరకద్ర , ఆగస్టు, 21, ప్రజా వి క్షణం

మండల లో శుక్రవారంశ్రావణ వరలక్ష్మి వ్రతం వేడుకలు భక్తిశ్రద్ధలతో మహిళలు నిర్వహించారు. మండలంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఇళ్లను శుభ్రం చేసి, మామిడి తోరణాలు, పూలతో అలంకరించి వరలక్ష్మి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఇంటింటా మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, చేసి వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. సుమంగళి మహిళలు ఉదయాన్నే పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి పసుపు, కుంకుమ పువ్వులు, పండ్లు, నైవేద్యాలు,సమర్పించారు. అనంతరం వరలక్ష్మి వ్రతం కథను చదివి మంగళ హారతి నిర్వహించారు. మహిళలు ఒకరినొకరు వాయనం, తాంబూలాలు, అందించారు. వరలక్ష్మి అమ్మవారి అనుగ్రహంతో భక్తిశ్రద్ధలతో కుటుంబాల్లో సుఖశాంతోషాలు, ఐశ్వర్యం, ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజను ముఖ్యంగా కుటుంబ సభ్యులు ఆరోగ్యం భర్తల, ఆయురారోగ్యం కుటుంబ శ్రేయస్సు కోసం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.



# దివంగత మాజీ ముఖ్యమంత్రికి ఏమిటి ఈ అవమానం..

దేవరకద్ర ఆగస్టు 21 ప్రజావి క్షణం

దేవరకద్ర మున్సిపాలి కేంద్రంలో స్వర్గీయ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ప్రభుత్వ గెస్ట్ హౌస్ ఆవరణలో ఒక చెట్టు కింద రామారావు విగ్రహాన్ని పడేశారు. రాజకీయ అనేది తెరపై తీసుకొని వచ్చిన ఆ మహానేత విగ్రహాన్ని ఆ విధంగా పడి వేయడం ఎంతవరకు అని సమంజసం అని ప్రజలు నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు కళ్ళు తెరిచి రాజకీయాలకు కులగురువు ఆయన స్వర్గీయ రామారావు విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రజలు కార్యకర్తలు కోరుతున్నారు.



# పోలీసు సిబ్బందికి నేర పరిశోధనలో ప్రత్యేక శిక్షణ

**- శాస్త్రీయ పద్ధతులపై పోలవరం సర్కిల్ పోలీసులకు అవగాహన**

**- - కోర్టులో నిలిచేలా పకడ్బందీ సాక్ష్యాధారాలు సేకరించాలి: డీఎస్పీ జయకృష్ణ**

- పోలవరం ఆగష్టు 21(ప్రజా వీక్షణం)

నేటి ఆధునిక కాలంలో మారుతున్న నేర ప్రవృత్తికి అనుగుణంగా పోలీసు దర్యాప్తు విధానంలో గుణాత్మక మార్పు లు తీసుకురావడమే లక్ష్యంగా ఏలూరు జిల్లాలో పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ అత్యంత కచ్చితమైన ఆదేశాల మేరకు, పోలవర ం డీఎస్పీ కె. జయకృష్ణ పర్యవేక్షణలో పోలవరం సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బందికి నేర పరిశోధనపై ఒక ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించా రు.స్థానిక పోలవరం ఎస్సై పి. అప్పారావు మరియు కొయ్యలగూ డెం ఎస్సై వి. చంద్రశేఖర్ సంయుక్త ఆధ్వర్యంలో శు క్రవారం నాడు కార్మిల్‌పురం సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల మైదానంలో ఈ శిబిరం కొనసాగి ంది. ఉదయాన్నే ప్రత్యేక పరేడ్‌తో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందికి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లు, వాటిని సాంకేతికత సహాయంతో ఎలా ఎదుర్కోవాలో వివరించారు.ఈ శిక్షణా శిబిరంలో ప్రధానంగా 'క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్' (నేరస్థల పరిశీలన) పై సిబ్బందికి సుదీర్ఘ అవగాహన కల్పించారు. ఒక నేరం జరిగినప్పుడు ఎలాంటి తొందరపాటు లేకుండా, శాస్త్రీయ పద్ధతిలో ఆ



ప్రదేశాన్ని ఎలా పరిశీలించాలనే అంశంపై మాక్ డ్రిల్ నిర్వహించారు. నేరస్థలంలో లభించే వేలిముద్రలు, రక్తం మరకలు మరియు ఇతర భౌతిక సాక్ష్యాలను ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఏ విధంగా సేకరించి భద్రపరచాలి అనే విషయాలపై మెలకువలు నేర్పించారు. అంతేకాకుండా, సంఘటన స్థలానికి సంబంధించి కచ్చితమైన 'రఫ్‌స్కెచ్' (రూపచిత్రం) ఎలా గీయాలి, కేసు దర్యాప్తులో కీలకంగా మారే సాక్షుల వాంగ్మూలాలను చట్టపరమైన నిబంధనలకు లోబడి ఎలా నమోదు చేయాలనే అంశాలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ఎంతటి నేరస్థుడైనా న్యాయస్థానం ముందు నిర్దోషిగా బయటపడకుండా ఉండాలంటే, పోలీసులు సేకరించే సాక్ష్యాధారాలే అత్యంత కీలకమని ఈ సందర్భంగా అధికారులు నొక్కి చెప్పారు. సేకరిం చిన ప్రతి సాక్ష్యం కోర్టు ట్రయల్ సమయంలో పకడ్బందీగా నిలబడేలా ఉండాలని, దర్యాప్తులో ఏ చిన్న లోపం ఉండకూడదని సిబ్బందికి స్పష్టం చేశారు. నాణ్యమైన దర్యాప్తే నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చేస్తుందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ జయకృష్ణ పోలీసు సిబ్బం దిని ఉద్దేశించి మాట్లాడుతూ.. విధుల్లో పోలీసులు నిత్యం అత్యుత్తమ సమయపాలన, అంకిత భావం మరియు క్రమశిక్షణ పాటించాలని పిలుపుని చ్చారు. ప్రజలకు మరియు పోలీసు శాఖకు మధ్య ఉన్న దూరా న్ని తగ్గించి, మరింత చేరువయ్యేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. కాలం మారుతున్న కొద్దీ నేరస్తులు కూడా కొత్త పద్ధతులు మారుస్తున్నారని, అందుకే పోలీసులు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని (టెక్నాలజీ ) పూర్తిగా అందిపుచ్చుకోవా లని సూచించారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా దర్యాప్తు ప్రక్రియ వేగవంతం కావడంతో పాటు, కేసులను త్వరగా ఛేదించడానికి వీలవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ పూర్తి స్థాయి శిక్షణా కార్యక్రమంలో ఎస్సైలు పి. అప్పారావు, వి. చంద్రశేఖర్‌లతో పాటు పోలవరం సర్కిల్ పరిధిలోని హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కేతవీరునిపాడులో ఘనంగా శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన శంకుస్థాపన!

నందిగామ, ఆగస్టు 21 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కేతవీరునిపాడు గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మించనున్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం శంకుస్థాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ నిర్మాణానికి అంకురార్పణ చేస్తూ.. శాస్త్రోక్తంగా నిర్వహించిన శంకుస్థాపన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సౌమ్య దంపతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ.. శ్రీ కోదండ రామస్వామి వారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనసారా ఆకాంక్షించారు. గ్రామంలో ఆధ్యాత్మిక పరిమళాలను పెంపొందించేలా, భక్తుల ప్రగాఢ విశ్వాసానికి ప్రతీకగా ఈ దేవస్థానం రూపుదిద్దుకోవడం ఎంతో సంతోషకరమని ఆమె హర్షం వ్యక్తం చేశారు.ఈ మహోత్సవంలో గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ ప్రాంగణమంతా రామనామ స్మరణతో మార్మోగింది.



# మహాబలిపురం వేదికగా సౌత్ జోనల్ కౌన్సిల్ సమావేశం

**ముఖ్యమంత్రులు చంద్రబాబు, విజయ్ లతో కలిసి పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా!**

**మహాబలిపురం వేదికగా దక్షిణ భారత రాజకీయాల్లో కీలక మైలురాయి!**

మహాబలిపురం ఆగష్టు 21(ప్రజా వీక్షణం)

తమిళనాడు రాష్ట్రంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మహాబలిపురంలో 31వ సౌత్ జోనల్ కౌన్సిల్ సమావేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా మరియు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య జరిగింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షత వహించిన ఈ కీలక సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తదితర దక్షిణ భారత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర-రాష్ట్ర ఉన్నతాధికారులు ఒకే వేదికపైకి హాజరయ్యారు. దేశాభివృద్ధిలో దక్షిణ భారత రాష్ట్రాల పాత్ర అత్యంత కీలకమని, కేంద్రం మరియు రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని, ప్రాంతీయ సమస్యలను పరిష్కరించుకుంటూ దక్షిణ భారతదేశాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా ఈ ఉన్నత స్థాయి సమావేశం కొనసాగింది."ప్రాంతీయ విభేదాలను పక్కన పెట్టి, ప్రజల సంక్షేమం మరియు రాష్ట్రాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయాలి. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాల మధ్య సమన్వయం, పరస్పర సహకారం దేశ పురోగతికి ఎంతైనా అవసరం." అలాగే దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల మధ్య ఉన్న సరిహద్దు వివాదాలు, నదీ జలాల పంపిణీ, విద్యుత్ వనరుల



వినియోగం, రవాణా మరియు మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై ఈ వేదికపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర విభజన చట్టంలోని పెండింగ్ అంశాలు, ప్రత్యేక సంస్థలకు రావాల్సిన నిధులు మరియు రాష్ట్ర ఆర్థిక పునరుద్ధరణకు కేంద్రం నుంచి అందవలసిన సహాయసహకారాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయా రాష్ట్రాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రులు తమ అభిప్రాయాలను స్పష్టం చేశారు.తీర ప్రాంత భద్రత, అంతర్రాష్ట్ర నేరాల నిరోధక చర్యలు మరియు శాంతిభద్రతల పరిరక్షణపై సమగ్రమైన కార్యాచరణను రూపొందించడంపై చర్చించారు.

# బంద్ ను జయప్రదం చేయండి..

దేవరకద్ర ఆగస్టు 21 ప్రజా వీక్షణం

తెలంగాణ రాష్ట్రం ఆటో యూనియన్. జేఏసీ పిలుపుమేరకు ఈనెల 24 బంద్ పిలుపులో భాగంగా.. ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్ని యూనియన్లు మద్దతు తెలుపుతూ ముందుకొస్తున్నాయి. కాబట్టి మనం కూడా బంద్ లో అందరూ భాగస్వాములము అవ్వాలని.. పిలుపునిచ్చారు కే రాము. ప్రధాన కార్యదర్శి జేఏసీ. మహబూబ్నగర్ జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు వేణుగోపాల్. శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# ట్రాఫిక్ రద్దీ నివారణకు ఫ్రీ లెఫ్ట్‌ల ఏర్పాటు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

ట్రాఫిక్ రద్దీని నివారించి వాహనాల రాకపోకలను సులభతరం చేసేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆదేశా ల మేరకు ట్రాఫిక్ పోలీసు లు పలు చర్యలు చేపట్టా రు. అడిషనల్ డీసీపీ ట్రాఫి క్ ఎల్అండ్ఓ రాయల ప్రభాకర్, ఏసీపీ ట్రాఫిక్ టి. సత్యనారాయణ పర్యవేక్ష ణలో, కాజీపేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పి. వెంకన్న ఆధ్వ ర్యంలో ఈ చర్యలు చేప ట్టారు. ఇందులో భాగంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో శుక్రవారం ఆదాలత్ జంక్ష న్‌లో మూడు వైపులా, ఫారెస్ట్ ఆఫీస్ జంక్షన్‌లో ఒక వైపు మొత్తం 54 సిమెంట్ బ్లాక్‌లను ఏర్పా టు చేసి ఫ్రీ లెఫ్ట్ మార్గాలను అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఫ్రీ లెఫ్ట్ మార్గాల ఏర్పాటుతో ఆయా జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు వాహనదారులకు సులభతరమైన రాకపోక లు అందుబాటులోకి రాను న్నాయని ట్రాఫిక్ పోలీసు లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలను నిరంతరం చేప డుతున్నట్లు పేర్కొన్నారు.




# మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన సీపీ

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

మడికొండ లోని పోలీస్ శిక్షణ కేంద్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ శుక్రవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా శిక్షణ కేంద్రానికి చేరుకున్న పోలీస్ కమిషన ర్‌కు శిక్షణ కేంద్రం అధికారు లు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. సీపీ శిక్షణ కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించా రు. పోలీస్ అధికారులు, సిబ్బందికి వివిధ అంశాల్లో శిక్షణ అందించేందుకు కేంద్రంలో కల్పిస్తున్న మౌలి క వసతులు, తరగతి గదు లను ఆమె పరిశీలించారు. శిక్షణ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరుపై సంబంధిత పోలీస్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నా రు. శిక్షణ కేంద్రంలో పోలీస్ సిబ్బందికి మెరుగైన శిక్షణ అందించేందుకు అందు బాటులో ఉన్న సౌకర్యాలు, చేపడుతున్న కార్యక్రమాల పై సీపీ ఆరా తీశారు. ఈ పర్యటనలో అదనపు డీసీపీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రమణ బాబు, ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఆర్ఐలు సింహచలం, శ్రీనివాస్, ఆర్ఎస్ఐ రవి తేజతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కైకలూరులో “స్వచ్ఛ కైకలూరు” లక్ష్యంగా ప్రత్యేక పర్యవేక్షణ:...

## అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశం

**కైకలూరు, ఆగస్టు 21:(ప్రజా వీక్షణం)**

కైకలూరు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగా, ఆగష్టు నెల ఆఖరి కల్లా కైకలూరు పట్టణాన్ని అన్ని విధాలా శుభ్రపరిచి, ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటీ ఛైర్మన్, మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు.పట్టణాన్ని “స్వచ్ఛ కైకలూరు”గా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ఈ పర్యవేక్షణలో భాగంగా, ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పంటకాల్వల ప్రక్షాళన, తాగునీటి సరఫరా మరియు చెత్త తరలింపు ప్రక్రియలను స్వయంగా పరిశీలించారు. ప్రజల ఆరోగ్యం పట్ల అత్యంత ప్రాధాన్యత వహిస్తూ, పారిశుద్ధ్య విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావుతో పాటు తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. కూటమి నాయకుల సమన్వయంతో పట్టణాభివృద్ధి వేగవంతమవుతుందని ఈ పర్యటన స్థానికంగా చర్చనీయాంశమైంది.




# తెదేపా అధిష్టానం నిర్ణయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి

## తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి)

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 21**

**(ప్రజా వీక్షణం)**

తెలుగుదేశం పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు సమష్టిగా నడుచుకోవాలని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన అధ్యక్షతన గ్రీవెన్స్ -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి సమస్యలు, వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలను బాబ్జి స్వీకరించారు. అనంతరం అబ్దుల్ గఫార్‌కు మంజూరైన రూ.1,79,495 విలువైన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును బాబ్జి అందజేశారు. ఈ సందర్భంగా వలవల మల్లికార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని, మరి కొందరు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారని తెలిపారు. ఆయా దరఖాస్తులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తున్నామని చెప్పారు. కొత్త పింఛన్లను కూటమి ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేయనుందని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి 57 చెక్కులు మంజూరు కావాల్సి ఉండగా, కొన్ని సాంకేతిక కారణాల వల్ల ప్రక్రియ నిలిచిపోయిందని, త్వరలోనే వాటిని పరిష్కరించి చెక్కులు అందజే స్తామని తెలిపారు.త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం తోపాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీని కాపాడుకుంటూనే కూటమి ధర్మాన్ని కూడా పాటించాలని సూచించారు. ఇప్పటికే ఎమ్మెల్యే, ఏఎంసీ పదవులను



వదులుకున్నామని, పార్టీ కోసం పనిచేసే నాయకులు పదవులను ఆశించడం తప్పు కాదన్నారు. అయితే ఏదేమైనా పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క రూ నడుచుకోవాలని వలవల మల్లికా ర్జునరావు (బాబ్జి) సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ తో పనిచేయాలని సూచించా రు. అధిష్టానం నిర్ణయాలను గౌరవిస్తూ ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే పార్టీ మరింత బలోపేత మవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్రెల శ్రీధర్,ఆకాశపు స్వామి, కిలపర్తి వెంకట్రావు, ముప్పిడి రమేష్, దాట్ల జగన్నాధం, కొల్లి రమావతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం కార్యదర్శిని మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్





**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్‌కుమార్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ శుక్ర వారం మర్యాదపూర్వకం గా కలిశారు. హనుమకొండ లోని హరిత కాకతీయ లో ఆయనకు మొక్కను అంద జేసి స్వాగతం పలికారు.వరంగల్, ములు గు జిల్లా ల్లో సమగ్ర ఓటరు సర్వే (ఎస్ఐఆర్) ప్రక్రియ పరి శీలన పర్యటనలో భాగం గా నవీన్‌కుమార్ హనుమ కొండకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌తో పాటు అదనపు కలెక్టర్ ఎన్. రవి, వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ తదితర అధికారు లు జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రి య పురోగతిపై చర్చించా రు. శుక్ర, శనివారాల్లో నవీన్‌కుమార్ వరంగల్, ములుగు జిల్లాల్లో పర్య టించి ఎన్నికల అధికారు లు, ఈఆర్ఓలు, ఏఈఆర్ ఓలతో సమీక్ష సమావేశా లు నిర్వహిం చడంతోపాటు పలు పోలింగ్ కేంద్రాల ను సందర్శించి బీఎల్ఓల పనితీరును పరిశీలించను న్నారు. ఈ కార్యక్రమం లో హనుమకొండ తహసీల్దార్, ఏఈఆర్ఓ రవీందర్‌రెడ్డి, ఎన్నికల విభాగం సూపరిం టెండెంట్ జగత్‌సిం గ్ తది తర అధికారులు పాల్గొ న్నారు.

# నిజాంపేట్‌లో ప్రభుత్వ భూమి కబ్జాపై సీపీఐ ఆందోళన






## సర్వే నంబర్ 103లో అక్రమ రిజిస్ట్రేషన్లపై విచారణ జరపాలి

## ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని రెవెన్యూ అధికారులకు వినతి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 21, (ప్రజా వీక్షణం):**

బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ గ్రామంలోని సర్వే నంబర్ 103లో ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమ ఆక్రమణల నుంచి పరిరక్షిం చాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేసుకుని ఆక్రమిం చుకున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని కోరారు. ఈ మేరకు సీపీఐ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిం దెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల సర్వే నంబర్లను తారుమారు చేసి, వాటిని ఆక్రమించు కునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నిజాంపేట్‌లోని సర్వే నంబర్ 103కు సంబంధించి కూడా ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆక్రమించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధి ంచిన రెవెన్యూ రికార్డులు, సర్వే వివరాలు, రిజిస్ట్రేషన్ పత్రాలను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సర్వే నంబర్ 102, 103ల మధ్య సర్వే నంబర్ 104కు సంబంధించిన భూమి కొంత భాగం ఉండటంపై కూడా స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు. సర్వే నంబర్ల మధ్య భూముల విభజన, హద్దులు, రికార్డుల వివరాలను అధికా రులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభు త్వ భూమి ఎంత మేర ఉందో నిర్ధారిం చాలని అన్నారు.ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైతే భవిష్యత్తు లో ప్రజా అవసరాలకు భూమి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని, అందువల్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడటం అధికారుల బాధ్యత అని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. సర్వే నంబర్ 103లో జరిగినట్లు చెబుతున్న ఆక్రమణలు, రిజిస్ట్రేషన్లపై తక్షణమే విచారణ చేపట్టి, అక్రమాలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఆక్రమిత ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని, భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలకు అవకాశం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ ఏఐటీయూసీ కార్యదర్శి ఆశి యాదయ్య, కన్వీనర్ పొన్నకంటి దస్తగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

# నేర పరిశోధనలో ఆధునిక మెలుకువలు.. పోలీసులకు ప్రత్యేక శిక్షణ!





## - పోలవరం డిఎస్పీ జయకృష్ణ ఆధ్వర్యంలో జీలుగుమిల్లిలో పరేడ్ మరియు అవగాహన సదస్సు

## - ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సర్కిల్ సిబ్బందికి దిశానిర్దేశం

**జీలుగుమిల్లి ఆగస్టు 21(ప్రజా వీక్షణం):**

నేర పరిశోధనలో పోలీసు యంత్రాంగాన్ని మరింత అప్రమత్తం చేసేందుకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించేందుకు ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో పోలవరం డిఎస్పీ జయకృష్ణ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పరేడ్ మరియు శిక్షణ తరగతులు చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ జయకృష్ణ మాట్లాడుతూ.. ఏలూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బందికి నేర పరిశోధనపై ఈ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జీలుగుమిల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. యాదగిరి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ శిక్షణలో భాగంగా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి క్రైమ్ సీన్‌ను క్షుణ్ణంగా పరిశీలించడం, నివేదికను క్రమపద్ధతిలో రూపొందించడంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. నేర స్థలాన్ని ఫోటోగ్రఫీ చేసే విధానం, ఆ ప్రాంతాన్ని ఎలాంటి తప్పులకు తావులేకుండా భద్రపరిచే మెలుకువలను వివరించారు. ఘటనా స్థలంలో లభించే భౌతిక ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి భద్రపరిచే విధానంపై శిక్షణనిచ్చారు. అంతేకాకుండా, ఘటనా స్థలంలో కచ్చితమైన స్కెచ్ తయారీ, సాక్షుల వాంగ్మూలాల నమోదు మరియు సమర్థవంతమైన నేర పరిశోధనలో పాటించాల్సిన విధివిధానాలపై చర్చించారు. నేర పరిశోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, కోర్టులో నిలిచేలా సాక్ష్యాలను పకడ్బందీగా సేకరించాలని అధికారులు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి ఎస్సై వి. క్రాంతి కుమార్, బుట్టాయగూడెం ఎస్సై చెన్నారావు, టి. నరసాపురం మండల సబ్ ఇన్స్పెక్టర్ జయ బాబుతో పాటు సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

## 84 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 ( ప్రజా వీక్షణం న్యూస్)**

హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలి స్తున్న పీడీఎస్ (రేషన్) బి య్యాన్ని పోలీసులు పట్టు కున్నారు. రెండు ఆటో ట్రాలీల్లో తరలిస్తున్న 84 క్వింటాళ్ల బియ్యం, రెండు వాహనాలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితు లను అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం మధ్యా హ్నం హసన్ పర్తి నుంచి హనుమకొండ వైపు వస్తు న్న రెండు ఆటో ట్రాలీలను నల్లగట్టు గుట్ట వై జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుకుని తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా రెండు వాహనాల్లో ని 200 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టుబడింది. దీని మొత్తం విలువ సుమారు రూ.2.94 లక్షలు ఉంటుం దని పోలీసులు తెలిపారు. ఈ కేసులో హసన్‌పర్తి కి చెందిన ఆటో డ్రైవర్లు ఒర్సు భాను (34), సిరిగిరి సంపత్ (33) లను అరెస్ట్ చేశారు. వారి నుంచి టీఎస్-03-యూఏ-0387, టీఎస్-03-యూఏ-0406 నంబర్ల తో ఉన్న రెండు ఆటో ట్రాలీలను కూడా స్వాధీనం చేసుకున్నారు. విచారణలో చిత్తారి కోటి లింగం సూచనల మేరకు హసన్‌పర్తి పరిసర గ్రామాల ప్రజల నుంచి కిలో రూ.15 చొప్పున తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి, కిలో రూ.35 చొప్పున విక్ర యించేందుకు తరలిస్తున్న ట్లు నిందితులు వెల్లడించి నట్లు పోలీసులుతెలిపారు. ఈ వ్యవహారంలో పరారీ లో ఉన్న చిత్తారి కోటిలిం గంపై కేసు నమోదు చేసి, తదుపరి చర్యలు చేపట్టిన ట్లు పోలీసులు పేర్కొన్నారు

# పొగాకు రైతన్నలకు బిగ్ అలర్ట్:

## బేరన్ లైసెన్స్‌కు 20 క్వింటాళ్ల నిబంధన!

**జీలుగుమిల్లి ఆగస్టు 21(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని గన్నమని బాలరాజు కాంప్లెక్స్ వద్ద శుక్రవారం జంగారెడ్డిగూడెం ఆక్షన్ పరిధిలోని పొగాకు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జంగారెడ్డిగూడెం ఆక్షన్ సూపరింటెండెంట్ గ్రేస్ మార్గరెట్ మాట్లాడుతూ పొగాకు బేరన్ లైసెన్స్ కలిగిన ప్రతి రైతు కేవలం రెండు ఎకరాల్లో మాత్రమే పొగాకు పంట వేయాలని స్పష్టం చేశారు. వచ్చే సీజన్‌లో ప్రతి బేరన్ లైసెన్స్‌కు 20 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ పరిమితికి మించి అదనంగా పండిస్తే ప్రతి వంద రూపాయలపై 30 రూపాయలు కటింగ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మగాని భూముల్లో పొగాకు పంట వేయవద్దని సూచించారు. అలాగే లైసెన్స్ లేకుండా బేరన్లు నిర్మిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో పొగాకు పంట రేటు అందరికీ తెలిసిన విషయమే కాబట్టి, రైతులు పంటను తగ్గించి ఇతర ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు బోర్డు సూచించిన నియమ నిబంధనలకు కట్టుబడి మాత్రమే పొగాకు పంటను సాగు చేయాలని సూచించారు. ఈ ప్రత్యేక సమావేశంలో సుంకవల్లి సాయికృష్ణ, గూడపాటి పుల్లయ్య, కక్కిరాల అప్పారావు, కోలా ధర్మరాజు, అమ్మజూరి సత్యనారాయణ, గారపాటి శ్రీనివాస్, వెలగల అజయ్, ఉప్పలపాటి తాతారావు, ఎలమాటి నరసింహారావు, ఉండవల్లి రామకృష్ణ, నారగాని గంగరాజు, నందికోల వీర్రాజు తదితర రైతులతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్స్ మంజునాథ, రామచంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# బీసీ రాజకీయ ప్రాతినిధ్యంపై చర్చ జరగాలి..రాజకీయ అవకాశాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి...తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు మహేష్ వర్మ..

**మంచిర్యాల జిల్లా ఆగస్టు 21**

**(ప్రజా వీక్షణం న్యూస్)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో బహుజనుల రాజ్యాధికార సాధనకై యువత ముందుకు రావాలి.తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు మహేష్ వర్మ.మంచిర్యాల నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా బీసీ నాయకత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు మహేష్ వర్మ అన్నారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో "రాజకీయ పార్టీల్లో సామాజికవర్గాల ప్రాతినిధ్యంపై విస్తృతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని మహేష్ వర్మ తన అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మహేష్ వర్మ మాట్లాడుతూ.. మంచిర్యాల నియోజకవర్గంలో బీసీ సామాజికవర్గం గణనీయమైన జనాభాను కలిగి ఉన్నప్పటికీ, "రాజకీయ నిర్ణయ ప్రక్రియలో, నాయకత్వ అవకాశాల్లో బీసీలకు తగిన స్థాయిలో ప్రాతినిధ్యం లభిస్తుందా..?" అనే అంశాన్ని అన్ని రాజకీయ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "బీసీలు అంటే కేవలం ఎన్నికల సమయంలో ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. నాయకత్వం వహించే సామర్థ్యం బీసీ సామాజికవర్గానికి ఉందని స్పష్టం చేసారు. అన్ని పార్టీలు బీసీ నాయకులను ప్రోత్సహించి, వారికి రాజకీయంగా ఎదిగే అవకాశాలను కల్పించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి సామాజికవర్గానికి సముచితమైన రాజకీయ భాగస్వామ్యం ఉండాలని తెలిపారు. బహుజన యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై చురుకుగా పనిచేయాలని మహేష్ వర్మ పిలుపునిచ్చారు. మంచిర్యాల నియోజకవర్గంలో బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ప్రజా సంఘాలు, బీసీ నాయకులు నిర్మాణాత్మకంగా చర్చించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజాస్వామ్యంలో జనాభాకు అనుగుణంగా సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, నాయకత్వ అవకాశాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని, బీసీ సమాజం తన హక్కులు, అవకాశాలు, రాజకీయ భాగస్వామ్యంపై చైతన్యంతో ముందుకు సాగాలని, త్వరలోనే ఈ అంశంపై బీసీ సంఘాల నాయకులతో, బీసీ మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి మంచిర్యాల నియోజకవర్గంలో బహుజన రాజ్యాధికార సాధ నలో బీసీ నాయకత్వంపై చర్చిస్తామని మహేష్ వర్మ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాకాల దినకర్, పాడాల శివతేజ పాల్గొన్నారు.



# రైతుల పొట్టకొట్టే ప్రయత్నాలను అధికారులు, ప్రజాప్రతినిధులు విరమించాలి: సీపీఎం...

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 21 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ కూరగాయల మార్కెట్‌ను కబ్జాల నుంచి విముక్తి చేసి రైతు బజార్‌గా ఏర్పాటు చేయాలి. సర్‌సిల్క్ కూరగాయల మార్కెట్ స్థలాన్ని అక్రమ నిర్మాణాలు, కబ్జాల నుంచి పూర్తిగా విముక్తి చేసి రైతు బజార్‌గా అభివృద్ధి చేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది.రైతులు పండించిన కూరగాయలను కాగజ్‌నగర్ పట్టణానికి తీసుకువచ్చి విక్రయించుకునే హక్కును అధికారులు కాపాడాలని కోరింది.సర్‌సిల్క్ పరిశ్రమ ఏర్పడిన అనంతరం నిజాం ప్రభుత్వ కాలంలో, 1946లో అప్పటి సర్ సిలక్ కంపెనీ ఆధ్వర్యంలో షెడ్లు నిర్మించి కూరగాయల మార్కెట్‌కు స్థలం కల్పించినట్లు స్థానిక చరిత్ర, ఉంది అప్పటి నుంచి కరోనా మహమ్మారి వచ్చే వరకు రైతులు తాము పండించిన కూరగాయలు, పంటలను ఇదే మార్కెట్‌లో విక్రయిస్తూ జీవనం సాగించారు.కరోనా సమయంలో వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు అప్పటి అధికారులు రైతులు, చిరు వ్యాపారులు భౌతిక దూరం పాటిస్తూ కూరగాయలు, పండ్లు విక్రయించాలని సూచించారు. దీంతో సర్కిల్ పరిధిలోని రోడ్డుపై తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసుకుని వ్యాపారం కొనసాగించారు.కరోనా ముగిసిన తర్వాత కూడా అదే పరిస్థితి కొనసాగుతోంది.అయితే ప్రస్తుతం కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డుపై కూరగాయలు విక్రయించకూడదని, పాత మార్కెట్‌లోనే విక్రయాలు జరపాలని చెబుతున్నారు. కానీ పాత లాల్‌బహదూర్ శాస్త్రి కూరగాయల మార్కెట్‌లోని స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో రైతులు, చిరు కూరగాయల వ్యాపారులు అక్కడ వ్యాపారం చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది.మటన్, చికెన్ దుకాణాలతో పాటు ఇతర నిర్మాణాలు కూడా మార్కెట్ స్థలాన్ని ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.మరి రైతులు ఎక్కడ కూరగాయలు అమ్మాలి? అని ప్రశ్నిస్తూ రైతులు, చిరు వ్యాపారులు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. ఈ నిరసనకు సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.రైతులు పండించిన పంటను పట్టణానికి తీసుకువచ్చి అమ్ముకుంటేనే వారి కుటుంబాలు గడిచే



పరిస్థితి ఉంది. పల్లెలే పట్టణాలకు పట్టుకొమ్మలు అని చెప్పే అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పుడు రైతుల ఉపాధికి అడ్డంకులు సృష్టించడం ఎంతవరకు సమంజసం?అని సీపీఎం ప్రశ్నించింది.రైతుల సమస్యను రాజకీయం చేసి వారి పొట్టకొట్టే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, పాత మార్కెట్ స్థలంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించి, మార్కెట్‌ను పూర్తిగా పునరుద్ధరించి రైతు బజార్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది.అధికారులు వెంటనే స్పందించి రైతులు, చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని, లేకపోతే రైతులు మరియు కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల పక్షాన సీపీఎం పార్టీ అండగా నిలిచి, వారి హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేపడుతుందని ముంజం ఆనంద్ కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ముంజం ఆనంద్ కుమార్, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, రైతులు, మాలి సంఘం నాయకులు, టీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున కమిటీ హాల్ కు భూమి పూజ..

**దేవరకద్ర ఆగస్టు 21 ప్రజా విక్షణం**

మండల పరిధిలోని గూరకొండ గ్రామంలో కుర్వ యాదవ మల్లికార్జున సంఘాము కమిటీ హల్ లేనందున సర్పంచ్ ఎలక్షన్ లో హామీ ఇచ్చిన ప్రకారం వారికీ మంజూరు చేయడానికి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,ని సర్పంచ్ దాసరి చినమ్మ ఉషనప్ప, ఎ మ్మెల్యే ను అడగగానే మూధ నిధులనుండి 500000 రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఎ మ్మెల్యే ఆదేశాలతో శుక్రవారం భూమిపూజా చేయడం జరిగింది. ఈ కాయక్రమానికి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మరియు ఏఈ రాఘవేందర్ సర్పంచ్ దాసరి చినమ్మ, ఉషనప్ప సెక్రెటరీ రాఘవేందర్, ఉపసర్పంచ్ పోలేమోని లక్సమమ్మ, గోవిందు, వార్డ్ మెంబెర్స్ దాసరి శ్రీనివాస్ దాసరి తిరుపతి గడుగు ఉషనప్ప,జంగా శేఖర్, కురువ ఆంజనేయులు, కాంగ్రెస్ కార్యకర్తలు మల్లికార్జున సంఘం మాజీ అధ్యక్షులు కుర్వ భగవంతు సంఘం సభ్యులు అందరు పాల్గొన్నారు.



# లబ్ధిదారులంతా స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలి..

## మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఎండి అహ్మద్.

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 21 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ పట్టణంలోని బజార్వాడి రేషన్ షాపు లో లబ్ధిదారులకు ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఎం.డి. అహ్మద్ చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ ఎండి అహ్మద్ మాట్లాడుతూ రేషన్ కార్డుల లబ్ధిదారులకు ప్రభుత్వం మరింత సులభంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు ఈ స్మార్ట్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ కార్డులు అందజేస్తున్నామని, ఇంకా తీసుకోని వారు వెంటనే తమ పరిధిలోని రేషన్ డీలర్ను సంప్రదించి స్మార్ట్ రేషన్ కార్డులను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రామారావు, రేషన్ డీలర్ అమన్, బీఆర్ఎస్ నాయకులు షబ్బీర్, షాకీర్, వార్డు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా మాజీ ఎమ్మెల్యే తల్లి గారి జన్మదిన వేడుకలు..

దేవరకద్ర ఆగస్టు 21 ప్రజా విక్షణం

దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మగారు ఆల వరలక్ష్మమ్మ, జన్మదినం సందర్భంగా శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులందరూ కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల వరలక్ష్మమ్మ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆయు రారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము.





# దళిత నాయకుడు రాయల పేరయ్యను పరామర్శించిన సంఘాల నాయకులు

## అనారోగ్యం నుండి కోలుకుంటున్న టీ .నరసాపురం సామాజిక కార్యకర్త

టి. నరసాపురం ఆగస్టు 21(ప్రజా వీక్షణం)

ఇటీవల అనారోగ్యానికి గురై రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టీ .నరసాపురం దళిత నాయకులు, సామాజిక కార్యకర్త రాయల పేరయ్య ని టీ .నరసాపురం మండల సామాజిక కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు బుధవారం ఆయన ఇంటి వద్ద కలిసి పరామర్శించారు. తూర్పు మాదిగ గుడి వద్ద గల ఆయన స్వగృహంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, సరైన సమయంలో మందులు వాడాలని, వైద్యుల సూచనలను పాటించాలని సూచిస్తూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రాయల పేరయ్య మాట్లాడుతూ, సకాలంలో వైద్య చికిత్స అందడంతో తనకు ప్రాణాపాయం తప్పిందని, వైద్యులకు, కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్తలు ఎస్డి నాసర్ పాషా, పింగుల మధు మరియు దళిత సంఘాల నాయకులు నారా పాము, దుర్గారావు, చిలక ఏసుబాబు, డొక్కా శ్రీనివాస్, నార్లపాటి చిన్న దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వంగా అందుతున్నవే జానపద సాహిత్యం,కళలు

## -నేడు ప్రపంచ జానపద దినోత్సవం

ప్రపంచంలోని ఏ భాషా సారస్వతానికైనా అందులోని జానపద సాహిత్యమే మూలము. జానపద విజ్ఞానంలో కళలు ప్రధానమైన భాగం. సంగీతం, నృత్యం, అభినయం ఉండే ప్రదర్శన కళలన్నీ ఈ విభాగంలో చేరతాయి. జానపద సాహిత్యం, కళలు ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వంగా అందుతాయి. గ్రామీణులు, గిరిజనులు కాయకష్టంలో ఉల్లాసం పొందడానికి, విజ్ఞానం వినోదానికి ఆవిర్భవించిన సహజ కళలివి. ఒక సమూహంగా జీవించే వారి ఆటపాటలే జానపదం. ఈ ఫోక్ అనే పదాన్ని 1846 ఆగస్టు 22న విలియం జాన్ థామ్స్ అనే భాషాశాస్త్ర వేత్త తొలిసారి ఉపయోగించాడు. ఆయన స్ఫూర్తితోనే ప్రపంచ జానపద దినోత్సవాన్ని ప్రతీ ఆగస్టు 22న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకుంటున్నాము. జానపద కథలు, సామెతలు, పొడుపుకథలు, పాటలు మొదలైన వాటిలో వ్యక్తీకరించిన ప్రజల లిఖిత సాహిత్యం, ఒక నిర్దిష్ట ప్రదేశం, సమూహం, కార్యాచరణ మొదలైన వాటికి సంబంధించిన కథలు, ఇతిహాసాలు తెలిపేదే జానపదం. 18వ శతాబ్దంలో మదరాస్ సర్వేయర్ జనరల్గా నియమితులైన కల్నల్ కాలిన్ మెర్గంజీ, కావలి వెంకట బొర్రయ్య సహకారంతో గ్రామ వివరాల సేకరణలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదే శ్లో జానపదుల జీవన విధానంపై అనేక అంశాలను వెలుగులోకి తీసుకొచ్చాడు. కాగా 19వ శతాబ్దంలో తెలుగువారి శిష్ట సాహిత్యాన్ని, కళారూపాలను వెలుగులోకి తెచ్చిన వ్యక్తి సీపీ బ్రౌన్. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలోని జానపద కళలను ప్రోత్సహించడానికి 2015 నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ జానపద ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈ ఉత్సవాలకు జానపద జాతర అని పేరు పెట్టింది. జానపదం అనేది ఒక సంస్కృతి లేదా సమాజం సాంప్రదాయ నమ్మకాలు, కథలు, ఆచారాలు, ఆచారాలను వచ్చే తరాలకు తెలుపుతాయి, తద్వారా ఇవి ఒక తరం నుండి మరొక తరానికి తెలియచేయడానికి మార్గదర్శక అవుతుంది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత, ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్లో కొత్త ధోరణులు ఉద్భవించాయి అందులో జానపద కళల పై ఆసక్తి గ్రామీణ సమాజాలకు మాత్రమే పరిమితం కాలేదు, నగరాలు కూడా వారి ప్రత్యేకమైన కళలు, ఆచారాలు, విలువలు వారికి గుర్తింపు వచ్చింది. మార్క్సిస్టు సాంప్రదాయం వారు జానపద కథలను కేవలం శ్రామిక వర్గాలకు చెందినదిగా భావించినప్పటికీ, ఇతర వర్గాలలో ఈ భావన వర్గ, విద్యా స్థాయి పరిమితులను కోల్పోయింది. మూలాల అన్వేషణ నుండి వర్తమాన అర్థం, పనితీరు పరిశోధన వరకు గతం నుండి వర్తమానానికి ప్రాధాన్యత మారింది. 20 వ శతాబ్దం మధ్యలో జానపద అధ్యయనాలలో కూడా పట్టణ ఇతిహాసం భావన కనిపించింది. ఈ సమయంలో అసాధారణ లేదా హాస్య సంఘటన గురించిన కథలద్వారా,నగరాలద్వారా, పురాణాలు, మీడియా ద్వారా, ముఖ్యంగా మాస్ మీడియా ద్వారా బహుళ ప్రజాదరణను పొందాయి. జానపద కథలు వివిధ కోణాల నుండి అర్థం చేసుకోవడానికి జ్ఞానాన్ని ఇస్తాయి. మన సమస్యలు,విజయాలు ప్రతి సంస్కృతిలో,చరిత్రలోని వివిధ కాలాలలో జరుగుతాయని



జానపద కథలు తెలుపుతున్నందున, చిన్న పిల్లలను ఈ కథలు ఆకర్షిస్తాయి. పిల్లలు ఇతర సాంస్కృతిక సంప్రదాయాలను అధ్యయనం చేయడానికి, సానుకూల వ్యక్తిత్వ లక్షణాలను చేయటం, తదనుగుణంగా నిర్ణయం తీసుకోవడం వంటివి జరుగుతాయి. బలమైన పఠన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి జానపద కథలు ఉపయోగపడతాయి. జానపద కథలు మౌఖిక సంప్రదాయంలో ఉన్నందుకు, అవి వినడానికి పిల్లలు ఇష్ట పడతారు, అవి గుర్తుంచుకోవడం కూడా సులభం.

# దేవన్నపేట లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 21 (ప్రజా వీక్షణం న్యూస్)



ఎమ్మెస్పీ గ్రామ అధ్యక్షుడు (సందెల జగన్)



ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు (నందిపాక సంపత్)

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలంలోని దేవన్న పేట గ్రామంలో ఎమ్మార్పీ ఎస్, ఎమ్మెస్పీ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవ డం జరిగింది. మండల ఇన్ చార్జ్ గంగారపు శ్రీనివాస్ మాదిగ, మండల కో-ఇన్ చార్జ్ రాజారపు బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా నందిపాక సంపత్, ఎమ్మె స్పీ నూతన అధ్యక్షుడుగా సందెల జగన్ ఎన్నికయ్యా రు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ బలోపేతానికి, మాదిగల హక్కుల సాధనకు నూతన కమిటీ కృషి చేయాలని నాయకులు సూచించారు.

# కారులో తరలిస్తున్న 9కోట్ల నగదు స్వాధీనం

బెంగళూరు,ఆగస్ట్21( ప్రజా వీక్షణం ):

కర్ణాటక రాజధాని బెంగళూరులో భారీగా నగదు పట్టుబడింది. కారులో తరలిస్తున్న సుమారు రూ.9 కోట్ల నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో దాడి చేసి ఈ నగదును పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బెంగళూరు నుంచి నగదును తరలిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, సమాచారం ఆధారంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కారులో భారీ మొత్తంలో నగదు ఉన్నట్లు గుర్తించి సీజ్ చేశారు. నగదును తూత్తుకుడికి తరలిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారంలో సచిన్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# బాపట్ల పట్టణం 33 వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం

బాపట్ల : ఆగస్టు 21 ( ప్రజా వీక్షణం )

బాపట్ల పట్టణంలోని 33 వ వార్డులో 73వ బూత్ లో బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు ఆదేశానుసారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంక్షేమం,అభివృద్ధి గురించి వివరిస్తూ కుటుంబ సభ్యుల ఫోటోలను మై టిడిపి యాప్ లో అప్లోడ్ చేశారు. ఇప్పటి వరకు 421 కుటుంబాలను కలిసి 73వ బూతు ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని,బాపట్ల పార్లమెంట్ కార్యదర్శి కూచిపూడి ఝాన్సీ రాణి, బాపట్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి,పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శి షేక్ నజ్మా,జీవన్,జాషువా,టీడీపీ కార్యకర్తలు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కర్నాటక డిఫెన్స్ మద్యం సీజ్

హైదరాబాద్,ఆగస్ట్21( ప్రజా వీక్షణం ):

నగరంలోని అమీర్‌పేట్‌లో కర్ణాటక డిఫెన్స్ లిక్కర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఆర్‌నగర్ ఉమేష్ చంద్ర విగ్రహం వద్ద అనుమానాస్పదంగా మద్యం బాటిళ్లతో ఉన్న వ్యక్తిని పోలీసులు గుర్తించారు. వెంటనే అతడిని తనిఖీ చేయగా.. తొలుత నాలుగు కర్ణాటక డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లు పట్టుబడ్డాయి. విచారణలో గోవర్ధన్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుంచి మద్యం తీసుకున్నట్లు సదరు వ్యక్తి వెల్లడించాడు. దీంతో వెంటనే గోవర్ధన్ రెడ్డి ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించగా.. దాదాపు 51 కర్ణాటక డిఫెన్స్ లిక్కర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దీంతో మొత్తం 55 కర్ణాటక మద్యం బాటిళ్లను పోలీసులు సీజ్ చేశారు. కర్ణాటక నుంచి తక్కువ ధరకు డిఫెన్స్ మద్యం తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయాలు జరుపుతున్నట్లు విచారణలో బయటపడింది. ఒక్కో బాటిల్‌పై రూ.300 నుంచి రూ.500 వరకు లాభం పొందుతున్నట్లు తేలింది. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని పోలీసుల అంచనా. గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు అమీర్‌పేట్ ఎక్సైజ్ సీఐ బానోత్ పటేల్ వెల్లడించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
22 శనివారం ఆగస్టు 2026
SPORTS/ BUSINESS
www.prajaveekshanam.in




# తొలి టెస్ట్‌లో ఘోర పరాజయం దిశగా పాకిస్థాన్

## - నిప్పులు చెరిగిన ఇంగ్లండ్ జట్టు బౌలర్లు
## - పెవిలియన్‌కు క్యూ కట్టిన పాక్ బ్యాటర్లు

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్‌లో పాకిస్థాన్ ఘోర పరాజయం దిశగా సాగుతోంది. మూడు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో 238 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్.. 76 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ జట్టు ఇంకా 160 ప్లస్ రన్స్ వెనుకంజలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లు జోష్ టంగ్, జోఫ్రా ఆర్చర్, ఓలీ రాబిన్సన్ నిప్పులు చెరగడంతో పాక్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఓపెనర్లు అజాన్ అవైస్(9), ఇమామ్ ఉల్ హక్(0) తీవ్రంగా నిరాశపర్చగా.. షాన్ మసూద్(29) క్రీజులో నిలబడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని జోష్ టంచ్ పెవిలియన్ చేర్చాడు. అబ్దుల్లా షఫీక్(15), సౌద్ షకీల్(14), కెప్టెన్ సల్మాన్ అఘా(4) కూడా వెనుదిరగడంతో పాక్ పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో మహమ్మద్ రిజ్వాన్(8 బ్యాటింగ్)తో పాటు అలి ఉస్మాన్(2 బ్యాటింగ్) ఉన్నాడు. మరో సెషన్నర ఆట మిగిలి ఉండగా.. మూడో రోజు ఆటలోనే ఈ మ్యాచ్ ఫలితం తేలనుంది. అదే జరిగితే.. పాకిస్థాన్ ఇన్నింగ్స్ తేడాతో ఓటమి పాలవ్వనుంది. అంతకుముందు 366/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 409 పరుగుల భారీ స్కోర్ చేసింది. జోర్డాన్ కాక్స్(73), కెప్టెన్ జోరూట్(66), హ్యారీ బ్రూక్(91), డాన్ లారెన్స్ సత్తా చాటారు. పాక్ బౌలర్లలో అలి ఉస్మాన్(5/95) ఐదు వికెట్లు తీయగా.. ఖుర్రమ్ షెహ్‌జాద్(3/133) మూడు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ అబ్బాస్, మహమ్మద్ అలీ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 171 పరుగులకే కుప్పకూలింది. అబ్దుల్లా షఫీక్(61) హాఫ్ సెంచరీతో రాణించగా.. ఇమామ్ ఉల్ హక్(42) పర్వాలేదనిపించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్(5/51), జోష్ టంగ్(5/46) ఐదేసి వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. గాయంతో బాబర్ ఆజామ్ ఈ మ్యాచ్‌కు దూరమవ్వడంతో పాక్ బ్యాటింగ్ లైనప్ బలహీనంగా మారింది. ఒక్క బ్యాటర్ కూడా క్రీజులో నిలబడలేకపోయాడు. మరోవైపు జో రూట్ అరుదైన ఘనత నమోదు చేశాడు. క్రీజులో పాతుకుపోయి ఆడిన రూట్ 112 బంతుల్లో 10 ఫోర్ల సాయంతో 66 రన్స్ చేసి పెవిలియన్ కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌తో టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన ఇండియన్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ 68 ఫిఫ్టీల రికార్డును రూట్ సమంగా చేసి, చరిత్రకెక్కాడు. వెస్టిండీస్ గ్రేట్ శివనారాయణ్ చంద్రపాల్ 66 ఫిఫ్టీలతో రెండో స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ అలెన్ బోర్డర్, ఇండియా దిగ్గజం రాహుల్ ద్రవిడ్ 63 ఫిఫ్టీలతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కెప్టెన్‌గా 42వ సారి యాభై ప్లస్ స్కోరు సాధించిన రూట్ ఈ జాబితాలో ఐదో స్థానానికి చేరుకున్నాడు. సౌతాఫ్రికా మాజీ సారథి గ్రేమ్ స్మిత్ 61 స్కోర్లతో టాప్ స్థానం దక్కించుకున్నాడు.

# జహీర్ ఖాన్ సలహాతోనే నేను ఓపెనర్‌గా..

టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ విధ్వంసం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రెడ్ బాల్ క్రికెట్‌లో దూకుడుగా ఆడిన తొలి బ్యాటర్ సెహ్వాగ్ అనడంలో కూడా ఎలాంటి అతిశయోక్తి లేదు. 99, 199, 299 పరుగుల వద్ద కూడా సిక్సర్ బాదిన ఏకైక డాషింగ్ బ్యాటర్ సెహ్వాగ్. అయితే కెరీర్ ఆరంభంలో సెహ్వాగ్ లోయర్ మిడిలార్డర్‌లో ఆడేవాడు. ఆ తర్వాత ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకొని ఆకాశమే హద్దుగా చెలరేగాడు. అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ.. సెహ్వాగ్ కోసం తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేశాడని అంతా అనుకుంటారు. కానీ తనను ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది గంగూలీ కాదని తాజాగా సెహ్వాగ్ వెల్లడించాడు. పాకిస్థాన్ మాజీ ప్లేయర్ షోయబ్ అక్తర్‌తో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వీరేంద్ర సెహ్వాగ్ ఈ విషయాన్ని పంచుకున్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసే తనను ఓపెనర్‌గా ఆడించాలని గంగూలీకి జహీర్ ఖాన్ చెప్పాడని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. ఓపెనర్‌గా తాను విఫలమైతే జట్టు నుంచి తొలగించవద్దని గంగూలీని తాను వేడుకున్నానని, దానికి అతను హామీ ఇచ్చాడని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. సచిన్ గాయంతో జట్టుకు దూరమవడంతో 2002లో ఇంగ్లండ్‌తో టెస్ట్ మ్యాచ్‌లో సెహ్వాగ్ ఓపెనర్‌గా అరంగేట్రం చేశాడు. తొలి బంతి నుంచే బౌండరీలు బాది టెస్ట్ క్రికెట్‌కు దూకుడు పరిచయం చేసిన సెహ్వాగ్.. 104 టెస్ట్‌ల్లో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలతో 8586 పరుగులు చేశాడు. ఇందులో రెండు ట్రిపుల్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేలు ఆడిన సెహ్వాగ్ 15 సెంచరీలతో 8273 పరుగులు సాధించాడు. ఇండోర్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను 219 పరుగులతో డబుల్ సెంచరీ కూడా సాధించాడు. 2007 టీ20 ప్రపంచకప్ , 2011 వన్డే ప్రపంచకప్‌లను భారత్ గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. సెహ్వాగ్‌ను ఓపెనర్‌గా ఆడించాలని జహీర్ ఖాన్ ఇచ్చిన సలహా.. భారత జట్టు రాతనే మార్చేసింది.



# క్వార్టర్ ఫైనల్స్‌లో ట్రీసా జాలీ




భారత్?కు తొలి పతకం ఖాయమైంది. భారత స్టార్ ద్వయం ట్రీసా జాలీ- గాయత్రి గోపిచంద్ క్వార్టర్ ఫైనల్?లో విజయం సాధించింది. ఈ జోడి శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్‌లో ఫైనల్‌లో చైనాకు చెందిన జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్‌పై 16-21, 21-15, 21-13 తేడాతో విజయం సాధించింది. దీంతో ట్రీసా- గాయత్రి జోడీకి పతకం (కనీసం కాంస్యం) ఖాయమైంది. ఈ మ్యాచ్? తొలిసెట్లో భారత ద్వయంపై చైనా జోడీ జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్?దే ఆధిపత్యంగా సాగింది. ట్రీసా- గాయత్రి పోరాడినప్పటికీ ప్రత్యర్థి జోడీ దూకుడుగా ఆడి తొలి సెట్?ను 21-16తో సొంతం చేసుకుంది. అయితే రెండో సెట్?లో భారత జోడీ సూపర్ కమ్?బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా ధనాధన్ షాట్లతో ఎటాక్?కు దిగింది. మ్యాచ్?లో నిలవాలంటే తప్పక నెగ్గాల్సిన సెట్?ను ట్రీసా- గాయత్రి ద్వయం 21-15తో సొంతం చేసుకుంది. దీంతో మ్యాచ్ ఫలితం కోసం మూడో సెట్? ఆడాల్సి వచ్చింది. అయితే ఇండియన్ షట్లర్లు అదే జోరును ప్రదర్శించారు. ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టి మూడ సెట్?ను 21-13 భారీ తేడాతో గెలుచుకున్నారు. మొత్తం గంటా తొమ్మిది నిమిషాల పాటు సాగిన ఆటలో 16-21, 21-15, 21-13 తేడాతో విజయం సాధించిన ట్రీసా- గాయత్రి సెమీస్?కు దూసుకెళ్లింది. దీంతో మన షట్లర్లకు కనీసం కాంస్య పతకం ఖాయమైంది. కాగా, బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్‌లో భారత్ చివరిసారిగా 2011లో పతకం సాధించింది. లండన్ వేదికగా జరిగిన ఆ పోటీలో భారత షట్లర్ జోడీ జ్వాలా గుత్తా - అశ్విని పొన్నప్ప కాంస్య పతకం గెలుచుకుంది. మళ్లీ 15ఏళ్లకు ఈ విభాగంలో భారత్ పతకం అందుకోనుంది. 2022, 2023 సంవత్సరాలలో ట్రీసా - గాయత్రి జోడీ వరుసగా ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. 2022లో కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకాన్ని కూడా గెలుచుకుంది. గతేడాది ప్రారంభంలో టాప్ 10లోకి ప్రవేశించింది. అయితే, ఈ సంవత్సరం ప్రారంభంలో ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్, ఉబెర్ కప్‌కు ముందు శిక్షణ తీసుకుంటుండగా ట్రీసా చీలమండకు గాయమైంది. ప్రాక్టీస్ చేస్తుండగా ఆమె అనుకోకుండా ఆమె చీలమండ బెణికింది. దీంతో ట్రీసా రిహబిలిటేషన్?కు వెళ్లింది. గాయం నుంచి పూర్తిగా కోలుకొని ఇటీవల ఇండోనేసియా ఓపెన్?లో ఈ ద్వయం మళ్లీ బరిలోకి దిగింది. ఆపై యూఎస్ ఓపెన్, ఈ నెల ప్రారంభంలో ఫిలిప్పైన్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో విజేతగా నిలిచింది. ఇప్పుడు వరల్డ్? ఛాంపియన్స్?షిప్స్?లోనూ పతకం ఖాయం చేసుకుంది.




# సాత్విక్ చిరాగ్ శెట్టి జోడీ ఓటమి

బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్?షిప్?లో భారత షట్లర్లు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి ద్వయం పోరాటం ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్?లో సాత్విక్- చిరాగ్ శెట్టి జోడీ ఓడిపోయింది. ఈ ద్వయం వరల్డ్ నెం 3 జోడీ లియాంగ్ వి కెన్- వాంగ్ చంగ్ (చైనా)ను క్వార్టర్స్?లో ఢీ కొట్టింది. వరుస సెట్లలో 18-21 9-21 తేడాతో భారత ద్వయం ఓడిపోయింది. దీంతో వరల్డ్ ఛాంపియన్?షిప్స్?లో మూడో పతకం నెగ్గాలన్న సాత్విక్- చిరాగ్ ఆశలు ఆవిరయ్యాయి. సొంత అభిమానుల మధ్య భారీ అంచనాలతో దిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో, భారత జోడీ సాత్విక్ - చిరాగ్, చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్?తో తలపడ్డారు. మ్యాచ్ తొలి సెట్? హోరాహోరీగా సాగింది. తొలి నుంచే ఇరు జట్ల ఆటగాళ్లు అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీపడి పాయింట్లు సాధించడంతో ఆట ఉత్కంఠభరితంగా సాగింది. అయితే భారత జోడీ గట్టిగా పోరాడినప్పటికీ, మొదటి సెట్‌ను చైనా ద్వయం 21-18తో కైవసం చేసుకుంది. దీంతో రెండో సెట్‌లో సాత్విక్ - చిరాగ్ కమ్?బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశించారు. కానీ, మొదటి సెట్ విజయం ఇచ్చిన ఉత్సాహంతో చైనా జోడీ రెండో సెట్ ఆరంభం నుంచే తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. మరింత దూకుడు పెంచి ధనాధన్ షాట్లతో పాయింట్లు సాధించింది. దీంతో చైనా జోడీ వరుసగా రెండో సెట్?ను కూడా సొంతం చేసుకుంది. ఫలితంగా లియాంగ్ వీ కెంగ్ - వాంగ్ చాంగ్ ద్వయం సెమీఫైనల్?కు అర్హత సాధించడమే కాకుండా, పతకాన్ని ఖాయం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో సాత్విక్- చిరాగ్ జోడీ పతకం తీసుకొస్తుందని అభిమానులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇలా క్వార్టర్స్?లోనే ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించడంతో అభిమానులు నిరాశకు లోనయ్యారు. ఇటీవల సింగపూర్ ఓపెన్ వంటి అంతర్జాతీయ టోర్నమెంట్లలో టైటిల్స్ గెలిచి అద్భుతమైన ప్రదర్శన చేసిన ఈ జోడీ, సొంత గడ్డపై ఓడిపోవడం భారత అభిమానులను నిరుత్సాహానికి గురిచేస్తుంది. కాగా, గురువారం మహిళల సింగిల్స్?లో పీవీ సింధు కూడా ప్రీ క్వార్టర్స్?లో ఓడిపోయింది.

ప్రజావీక్షణం
దినపత్రిక



# హాయ్ చిత్రం ట్రైలర్ విడుదల

లేడీ సూపర్ స్టార్ నయనతార, టాలెంటెడ్ యంగ్ హీరో కవిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ డ్రామా మూవీ 'హాయ్'. ప్రముఖ గీత రచయిత విష్ణు ఎడవన్ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఆగస్టు 28న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్‌ను వదిలింది.ఈ ట్రైలర్ ఫుల్ లవ్, ఫన్ మరియు ఎమోషన్స్‌తో ఆకట్టుకునేలా ఉంది. ప్రేమ వివాహాల కోసం ప్రయత్నించి విఫలమయ్యే సామాన్యుడిగా కవిన్ ఇందులో కనిపించగా, ఆయనకు దేవసేన పాత్రలో నటిస్తున్న నయనతార ఎదురుకావడం జరుగుతుంది. సంప్రదాయాలకు భిన్నంగా ఉండే ఒక స్వతంత్ర భావాలున్న మహిళగా నయనతార లుక్ చాలా ఆకర్షణీయంగా ఉంది. అనుకోని పరిస్థితుల నేపథ్యంలో వీరిద్దరికీ పెళ్లి జరగడం, ఆ తర్వాత వారి మధ్య జరిగే మనస్పర్థలు, భావోద్వేగాలు ఈ సినిమా ప్రధాన కథాంశంగా ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. కవిన్, నయనతార ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా ఉండి సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇక ఈ చిత్రంలో నయనతార, కవిన్‌లతో పాటు కే. భాగ్యరాజ్, ప్రభు, రాధికా శరత్‌కుమార్ వంటి దిగ్గజ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు జెన్ మార్టిన్ సంగీతం అందిస్తుండగా, రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. జి స్టూడియోస్ సౌత్, రౌడీ పిక్చర్స్ మరియు సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించాయి.

# ఇరుముడి ఎమోషనల్ డ్రామా

రవితేజ హీరోగా 'ఇరుముడి' అనే టైటిల్ ప్రకటించినప్పటి నుంచే ఈ సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే ఇందులోని పాటలు, ట్రైలర్‌లో చూపించిన ఫ్యామిలీ ఎమోషన్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. కచ్చితంగా రవితేజకి ఇది కమ్‌బ్యాక్ సినిమా అవుతుందని అందరూ భావించారు. పీలేరు ప్రాంతంలో త్రినాథ్(రవితేజ) ఆటో నడుపుతూ, అరటిపళ్ల వ్యాపారం చేస్తూ కూతురు మణెమ్మ(నక్షత్ర), భార్య కావేరి(ప్రియా భవానీ శంకర్)తో ఆనందంగా జీవిస్తుంటాడు. ఆ ప్రాంతంలో అందరి ఆడపిల్లలని తన కూతురులానే చూస్తుంటాడు. తనకు మద్యం అలవాటు ఉంటుంది. కాకపోతే అయ్యప్ప స్వామి మాలలో ఉన్నప్పుడు మాత్రం మందు జోలికి వెళ్లడు. అదే ప్రాంతంలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని అనూహ్యంగా చనిపోతుంది. ఆ మరణం వెనుక ఉన్నది ఎవరు? ఈ చావు త్రినాథ్ కుటుంబాన్ని ఎలా ప్రభావితం చేసిందనేది మిగతా కథ. తెలుగులో చాలా క్రైమ్ థ్రిల్లర్స్ వచ్చాయి. కాకపోతే కుటుంబ, అయ్యప్ప మాల నేపథ్యంలో ఒక ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'ఇరుముడి' ప్రత్యేకంగా కనిపిస్తుంది. సినిమా కథ ప్రారంభం ఓ స్కూల్లో టీచర్ సస్పెండ్ అవడంతో మొదలవుతుంది. ఆ తర్వాత కుటుంబం, మణెమ్మతో ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను ఎస్టాబ్లిష్ చేయడానికి కొంత సమయం పడుతుంది. ఎప్పుడైతే పదో తరగతి చదువుతున్న ఓ అమ్మాయి అనూహ్యంగా చనిపోతుందో, అక్కడి నుంచి కథలో ఉత్కంఠ పెరుగుతుంది. అది విరామానికి వచ్చేసరికి ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి, ఎమోషన్ కలిగిస్తుంది. ఈ కథను దర్శకుడు హ్యాండిల్ చేసిన తీరు ఆకట్టుకుంటుంది. కథలో మంచి ట్విస్టులు రాసుకున్నారు. ఒక హార్ట్ టచింగ్ ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాగా కథను దర్శకుడు శివ నిర్వాణ నడిపించారు. అదే సమయంలో ఒక బలమైన సందేశం కూడా ఇచ్చారు. ఆ సందేశం కచ్చితంగా గుర్తుపెట్టుకుని పాటించదగ్గదిగా ఉంటుంది. రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పూర్తిగా ఎమోషనల్ క్యారెక్టర్‌లో నటించారు. త్రినాథ్ పాత్రలో ఆయన పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. ఒకవైపు ఎమోషనల్ తండ్రిగా, మరోవైపు మద్యానికి బానిసైన వ్యక్తిగా, అయ్యప్ప మాల వేసుకున్న భక్తుడిగా, చివర్లో ఒక తండ్రిగా.. తన పాత్రలో చాలా వేరియేషన్స్ ఉన్నాయి. ఆ వేరియేషన్స్ అన్నింటినీ రవితేజ చాలా పరిణతితో కనబరిచారు. అలాగే మణెమ్మ పాత్రలో చేసిన బేబీ నక్షత్ర పాత్ర కూడా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. రవితేజ భార్య పాత్రలో కనిపించిన ప్రియా భవానీ శంకర్ పోషించిన కావేరి పాత్ర కూడా చాలా హుందాగా ఉంటుంది. ఆ పాత్ర ఈ సినిమాకు కావాల్సిన ఎమోషన్‌ను యాడ్ చేసింది. గురుస్వామి పాత్రలో చేసిన సాయికుమార్ పాత్ర ఆయనకు చాలా కొత్తగా, అదే సమయంలో ప్రభావవంతంగా ఉంటుంది. సెకండ్ హాఫ్‌లో ఆ పాత్రకు దర్శకుడు రాసుకున్న ఒక మలుపు కూడా కథకు బలాన్ని చేకూర్చింది. అలాగే అజయ్ ఘోష్ పాత్ర కూడా కావాల్సిన క్యూరియాసిటీని పెంచింది. మిగతా నటీనటులు పరిధి మేరకు కనిపించారు. సీలేరు ప్రాంతంలో తీసిన చిత్రమిది. అన్ని ఒరిజినల్ లొకేషన్స్ కావడంతో కథ నిజంగా అక్కడే జరుగుతున్నట్టుగా అనుభూతిని కలిగించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా ఉన్నాయి.

# నటి షావుకారు జానకి మృతి



వయోసంబంధ అస్వస్థతో కన్నుమూత షావుకారు సినిమాతో పేరు స్థిరం తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.



# వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ

టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు.శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

# ఆదిత్యరాయ్ మూవీలో భాగ్యశ్రీభోర్సే

## వార్తలను తోసిపుచ్చిన టీ సీరిస్



టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి.భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి.దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి స్పందన లభించింది. అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' చిత్రంలోనూ భాగ్యశ్రీ హీరోయిన్‌గా కనిపించింది. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ సరసన కమల్ హాసన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'సేయోన్' సినిమాలో నటిస్తోంది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com